నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 8, మార్చి 2024 16 పేజీలు


- మహాశివరాత్రి వేడుకలకు ఆలయాలు ముస్తాబు
- లింగాకారంలో ఆవిర్భవించిన శివుడు
- శివాలయాల్లో నిర్వహించనున్న అభిషేకాలు
- ఓం నమఃశివాయఃతో మారుమ్రోగనున్న ఆలయాలు
- వేడుకలకు సిద్ధం అయిన మేళ్ళచెరువు, శంభులింగేశ్వర స్వామి ఆలయం

# శివ పూజకు వేళాయె....!



ప్రభాతవార్త, సూర్యాపేట : మహాశివరాత్రి పర్వదిన వేడుకలను నేడు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు శివాలయాలు ముస్తాబయ్యాయి. విద్యుత్ దీపాలతో ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. హిందువులకు ముఖ్యమైన పండుగ కావడంతో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకోనున్నారు. శివపార్వతుల వివాహం జరిగిన రోజును మహాశివరాత్రిగా జరుపుకుంటారు. మాఘమాసంలో మహాశివరాత్రి వస్తుంది. శివుడు లింగాకారంలో ఆవిర్భవించాడని శివపురాణంలో పేర్కొన్నారు. మాఘమాసంలో కృష్ణపక్ష చతుర్దశి రోజున మహాశివరాత్రి రావడంతో హిందువులు ఎంతో ప్రాశస్త్యమైన పండుగగా భావిస్తారు. శివుడు మహా శివరాత్రి రోజున లింగాకారంగా ఆవిర్భవించాడని శివపురాణంలో పేర్కొన్నారు. నేడు ఆలయాలు శివనామస్మరణతో మారు మ్రోగనున్నాయి. వివరాలు 2 పేజీలో...

# అక్రమంగా మట్టి రవాణా

## ప్రభుత్వ ఆదాయానికి గండి

- నిబంధనలకు నీళ్లు మామూళ్ల మత్తులో అధికారులు
- పట్టణంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు చేరవేత
- గతంలో కంటే తక్కువ ధరకు విక్రయిస్తున్నాం అంటున్న మట్టి వ్యాపారులు



కోదాడ రూరల్,ప్రభాతవార్త: కోదాడ పట్టణ, మండల పరిధిలో మట్టి అక్రమ త్రవ్వకాలు మూడు ట్రాక్టర్లు ఆరు టిప్పర్లుగా కొనసాగుతుంది. అడ్డు అదుపు లేకుండా ప్రభుత్వ ప్రైవేటు భూములు వ్యత్యాసం లేకుండా త్రవ్వకాలు జరుపుతూ రియల్ ఎస్టేట్ వెంచర్‌లకు యదేచ్ఛగా రాత్రి పగలు తేడా లేకుండా తోలుతూ అక్రమ మట్టి వ్యాపారులు తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ స్థలాలైన పట్టా భూములైన మట్టి త్రవ్వకాలు జరుపుకోవాలని అంటే తప్పనిసరిగా రెవెన్యూ గనుల శాఖ అధికారుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి అని నిబంధన ఉన్నప్పటికి రెవెన్యూ గనుల శాఖల అధికారులతో ప్రమేయం లేకుండా తమ ఇష్టానుసారం కొద్దిమంది వ్యక్తులు టిప్పర్లను, జెసిబిలను కొనుగోలు చేసి మట్టి వ్యాపారాన్ని యదేచ్ఛగా నిర్వహిస్తున్నారు.

వివరాలు 2 లో..

# మహిళలు ఏ రంగంలో కూడా తక్కువ కాదు

-జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండాగే



16లో...

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని గైడ్‌లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులు సిద్ధంగా ఉండాలి

జిల్లా యస్.పి చందనా దీప్తి ఐపిఎస్



2లో...

# శివుడి పూజకు వేళాయె....!

మొదటి పేజీ తరువాయి

ఓం నమఃశివాయః అనే మంత్రాన్ని భక్తులు పఠించనున్నారు. శివాలయాల్లో పెద్ద ఎత్తున అభిషేకాలు నిర్వహిస్తారు. భక్తులు వేకువజామున తలంటు స్నానాలను ఆచరించి ఆలయాలను సందర్శించి అభిషేకాల్లో పాల్గొంటారు. శివపార్వతుల కృపకు పాత్రులు కానున్నారు. బిల్వఆకులు శివుడికి సమర్పిస్తారు. ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. జాగరణ చేస్తారు. శివ పూజాలు, అభిషేకాలు, అర్చనలు శివలీల కథ పారాయణాలు జరుపుకుంటారు. శివక్షేత్రాలలో ఈ ఉత్సవం అత్యంత ఘనంగా వైభవోపేతంగా జరుపుకుంటారు. శైవులు ధరించే విబూధి తయారు చేయడానికి నేడు పవిత్రమైనదని భావిస్తారు. శివుడి పవిత్ర మంత్రాన్ని పఠిస్తారు. తపస్సు, యోగా, ధ్యానం, మంచివని భావించి చేస్తారు. దేశవిదేశాల్లో సైతం మహాశివరాత్రి వేడుకలను జరుపుకోనున్నారు. నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయంలో సైతం ఈ వేడుకలు ఘనంగా జరుగుతాయి. ప్రత్యేక అభిషేకాల్లో భక్తులు పాల్గొని భగవంతుడి కృపకు పాత్రులు అవుతారు. నేతి దీపపు కాంతులతో ఆలయాలను అలంకరిస్తారు. 12 జ్యోతిర్లింగాలు, శివుడు పవిత్రమైన పుణ్యక్షేత్రాలు ఆయన ఆరాధన కేంద్రాలుగా శివుడు లింగరూపంలో భూమి మీద కనిపించారు. శివాలయాల్లో నేడు లింగోద్భవ పూజలు నిర్వహిస్తారు. శివుడికి ఎన్నో పేర్లు ఉన్నాయి. హలాహలాన్ని సైతం తన గొంతులో ఉంచుకున్నాడు. హలాహలం గొంతులో ఉన్న కారణంగా నీలంగా మారింది. అందుకే పరమశివుడికి నీలకంఠుడని అంటారు. శివుడికి ఇష్టమైన రోజు కావడంతో వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలి వెళ్తారు. సూర్యాపేట జిల్లా పిల్లలమర్రి, మేళ్ళచెరువు శివాలయాలు మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబయ్యాయి. అధికారులు ఆలయ కమిటీ నిర్వహకులు వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. సూర్యాపేట మండలం పిల్లలమర్రిలోని శివాలయం ఎంతో విశిష్టతను సంతరించుకుంది. ఈ ప్రాంతపు వారంతా పిల్లల మర్రి శివాలయానికి వెళ్ళి వేడుకల్లో పాల్గొని భగవంతుడి కృపకు పాత్రులు అవుతారు. భక్తులతో పిల్లలమర్రి శివాలయం పోటెత్తనుంది. అదేవిధంగా మేళ్ళచెరువు శ్రీస్వయంభుశంబు లింగేశ్వర స్వామి ఆలయం ముస్తాబు అయ్యింది. నేటి నుండి ఈ నెల 12 వరకు స్వామి కళ్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నారు. ప్రత్యేక అభిషేకాలు, పూజలతో ఉత్సవాలు ప్రారంభించనున్నారు. .ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. నేడు మహాన్యాసపూర్వప రుద్రాభిషేకాలతో వేడుకలు ప్రారంభిస్తారు. లింగోద్భవ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, పుష్పాలంకరణ, మహానివేదన, మంత్రపుష్ప పూజలు చేస్తారు. స్వామి వారి కళ్యాణోత్సవాన్ని కూడా నిర్వహించడంతో భక్తులు కనులవిందుగా తిలకిస్తారు. ఈ నెల 10న కళ్యాణమూర్తుల రథోత్సవం, 11న అమ్మవారి కుంకుమార్చనలు, 12న అభిషేకాలు, పూర్ణాహుతి, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. 5 రోజుల పాటు సందడి నెలకొంటుంది. ఎద్దుల పందెలు, కబడ్డీ పోటీలు, నాటికలు నిర్వహిస్తారు. శ్రీస్వయంభు శంభు లింగేశ్వర స్వామి కొలువైన ఈ ఆలయం దక్షిణ కాశీగా విరాజిల్లుతోంది. స్వామి వారి దివ్యరూపం శివలింగాలకు భిన్నంగా శిరస్సుపై కుడిభాగంలో గంగ దర్శనమిస్తుంది. మూడు వేళ్ళు పట్టే రంధ్రం నుండి రోజు గంగాజలం ఊరుతుంది. భక్తులంతా ఈ గంగాజలాన్ని నెత్తిపై చల్లుకుని కోరిన కోరికలు తీరాలని కోరుకుంటారు. పుష్కరకాలానికి అంగుళం చొప్పున ఈ దివ్యరూపం వృద్ధి చెందుతుందని పండితులు పేర్కొంటున్నారు. మేళ్ళచెరువు శివాలయం అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకోవడంతో పెద్ద ఎత్తున భక్తులు వేడుకల్లో పాల్గొంటారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, వీఐపీలు వేడుకలకు హాజరవుతారు. ఈ మేరకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలకు శివాలయాలు ముస్తాబయ్యాయి. భక్తుల తమ భక్తి పారవశ్యాన్ని చాటుకోనున్నారు.

# మహిళలు మనోధైర్యంతో ముందుకు సాగాలి




**నల్లగొండ అర్బన్, మార్చి 07, ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాలలో మనోధైర్యంతో ముందుకు సాగాలని, అన్ని పనులలో ముందుండాలని ఇండిఫేమ్ సీఈఓ దాస్యం గీతతాభాస్కర్, నల్లగొండ ఎస్పి చందనా దీప్తి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంతోని నాగార్జున ప్రభుత్వ కాళాశాలలో అందర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకులకు వారు హాజరై మాట్లాడారు. ఆడ, మగ మధ్య ఉండాల్సింది హక్కుల కోసం పోరాటం కాదు అవగాహణతో కూడిన ప్రోత్సాహకం అని స్త్రీలు పరిస్థితులకు బయపడక జీవితాన్ని ఒక లక్ష్యంతో తీర్చిదిద్దుకోవాలని సూసించారు. ఆడవారు ఆర్థికంగా స్వతంత్రత కలిగి ఉండాలని ఇటు కుటుంబ పాలన అటు కెరియర్ రెండింటిని సమర్ధవంతంగా నిర్వర్తించడంలో ఆడవారికి మాత్రమే మనోధైర్యం ఎక్కువ అని అభివర్ణించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ ఆడపిల్లలు అన్ని రంగాలలో దూపుకుని పోలాలని పేర్కొన్నారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ గంజి భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లైబ్రరీ అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ దుర్గాప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

# అక్రమంగా మట్టి రవాణా



మొదటి పేజీ తరువాయి

పట్టణ పరిసర ప్రాంతాలలో మట్టి ట్రాక్టర్లు, టిప్పర్లు కనిపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు. మండల పరిధిలోని కాపుగల్లు శివారులోని గుడిబండ రెవెన్యూలో ప్రభుత్వ భూములలోని గుట్టలను త్రవ్వి ఇటీవల కాలంలో పట్టణంలోని రియల్ ఎస్టేట్ వెంచర్లకు తోలారు. ప్రస్తుతం గుడిబండ గ్రామ శివారులోని పట్టా భూమిలో కొద్దిమంది వ్యక్తులు జెసిబిలను ట్రాక్టర్లను ఏర్పాటు చేసుకొని పట్టణంలోని వెంచర్లకు 20కిపైగా ట్రాక్టర్లతో రవాణా చేస్తున్నారు. ట్రాక్టర్లు గ్రామంలోని ప్రధాన రహదారి గుండా పదుల సంఖ్యలో తిరగడంతో ఉన్న కొద్దిపాటి రోడ్డు పాడవుతుందని, ట్రాక్టర్ల వేగానికి ఎప్పుడు ఏం జరుగుతుందో అంటూ గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. కొసమెరుపు ఏంటంటే మట్టి అక్రమంగా రవాణా చేసే వ్యాపారులు తాము గతంలో కంటే తక్కువ ధరకే మట్టిని విక్రయిస్తున్నామంటూ సూక్తులు చెబుతున్నారు. తమ వ్యాపారం సంబంధించి అధికారులకు మామూళ్లు ముట్ట చెబుతున్నామని చెబుతున్నారు. ఎవరి సొమ్మును ఎవరు ఎవరికి విక్రయిస్తున్నారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. వినియోగదారులకు తక్కువ ధరకు విక్రయించినం తమాత్రాన అక్రమ వ్యాపారం సక్రమమవుతుందా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మట్టి అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని అనుమతులతో కూడిన మట్టి రవాణాను అనుమతించాలని ప్రజలు కోరుతున్నారు.

# పనిచేసేవారికి ఎక్కడైనా గుర్తింపు : ఎమ్మెల్యే

కట్టంగూర్, మార్చి 7,ప్రభాతవార్త



ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమేనని, ఉద్యోగరీత్యా ఎక్కడ పని చేసినా, తోటి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సమన్వయంతో పని చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఇటీవల బదిలీపై వెళ్లిన ఎంపిడిఓ పోరెళ్ల సునిత, ఎంపిఓ ఎండి. అథర్ పర్వేజ్‌లతో పాటు, మండలంలో నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాష్‌రావు,నూతన మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, నూతన ఎంపిఓ సన్నీ అబ్రహం, నూతన ఏపిఎం సంకు హరిలను ఎంపిపి జెల్లా ముత్తి లింగయ్య, మాజీ జడ్పీటిసి, కట్టంగూర్ ఎంపిటిసి - 2 మాద యాదగిరి, పలువురు మండల అధికారులతో కలిసి వారిని మెమోంటోలను అందజేసి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల పథకాలను పేద ప్రజలకు అందేలా అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తి లింగయ్య, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాష్‌రావు, పూర్వ ఎంపిడిఓ పోరెళ్ల సునిత, పూర్వ ఎంపిఓ, ఇంఛార్జి డిఎల్‌పిఓ మహ్మద్ అథర్పర్వేజ్, మండల పరిషత్ పర్యవేక్షకులు చింతమల్ల చలపతి, ఎంపిఓ సన్ని అబ్రహం, పిఆర్ ఏఈ జమీల్ అహ్మద్, కట్టంగూర్ ఎంపిటిసి-2 మాద యాదగిరి, ఏపిఓ కడెం రామ్మోహన్, ఏపిఎం సంకు హరి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పాలడుగు హరిక్రిష్ణ, వివిధ శాఖల అధికారులు,పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.పెద్దయ్యయాదవ్, జి.శివ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వడ్లకొండ అశోక్‌గౌడ్, సుష్మ, సంధ్య, యామిని, కల్పన, సురేష్, వెంకట్, శ్రీను, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని గైడ్‌లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులు సిద్ధంగా ఉండాలి

జిల్లా యస్.పి చందనా దీప్తి ఐపిఎస్




**నల్లగొండ, మార్చి 07, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో ఎన్నికల కమిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం సిద్ధంగా ఉండాలని, ఎన్నికల నియమావళిని తుచా తప్పకుండా పాటించి ఇన్సిడెంట్ ఫ్రీగా నిస్పక్షపాతంగా ఎన్నికలు జరిపేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పి పోలిస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలిస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై డియస్పిలు, సి.ఐలు యస్.హెచ్.ఓలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ ఎస్పీ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అధికారులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకులోబడి పని చేయాలని సూచించారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ అధికారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు తమ విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఎలక్షన్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలోన్ రోజు, ఎలక్షన్ తర్వాత తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఎలక్షన్ సంర్బంగా పోలీసు అదికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. అలాగే గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడటంతో పాటు సమస్యలు సృష్టించే వారినీ బైండోవర్ చేయాలని తెలిపారు. ఇంతకు ముందు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారు సోషల్ మీడియాలో అసత్య ప్రసారాలు, ఉద్దేశపూర్వకమైన, వ్యక్తిగతంగా రెచ్చగొట్టే విదంగా మెస్సెజ్‌లు పెట్టె వారి పై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. మధ్యం, డబ్బు అక్రమ పంపిణీ పై ప్రత్యేక చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తూ, ప్రజల్లో పోలీసు శాఖ పైన పూర్తి నమ్మకం కలిగే విదంగా పనిచేయాలని అన్నారు. అనంతరం జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ టి.పరమేష్ గారు ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అధికారులకు కోడ్ అమలులోకి రాగానే పోలీసు అధికారులు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు, బాధ్యతలు, చేపట్టవలసిన చర్యలపై అధికారులకు పూర్తి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు విధుల పట్ల ఎన్నికల కోడ్ సమయంలో రాజకీయ పార్టీల ర్యాలీలు, మీటింగుల అనుమతులు, నాయకులకు ఇచ్చే భద్రతా పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల మండుదు ఎన్నికల రోజు, ఎన్నికల తరువాత నిర్వర్తించాల్సిన విదులు వర్నరబుల్ పోలింగ్ కేంద్రాలు మరియు క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించే విధానం, పోలింగ్ కేంద్రాల వద్ద ఏదైనా సమస్య ఏర్పడితే ఎన్నికల నిబంధనలకు లోబడి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు, చెక్ పోస్టుల దగ్గర ఇతర ప్రదేశాలలో తనిఖీలలో విడియో కవరేజ్ చేయటం మరియు ఎన్నికల కమీషన్ గైడ్ లైన్స్ ప్రకారం సంభందిత అధికారులు అనుసరించార్సిన విధివిదానాల పై తగు సూచల పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి బి.రాములు నాయక్, యస్.బి డి.ఎస్పి జి.రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సాగరమాత మహోత్సవాలు

### వేలాదిగా తరలిరానున్న భక్తులు

*హాలియా, మార్చి 07,ప్రభాతవార్త:*

విజయపురి సౌత్‌లోని కృష్ణా నది తీరాన వేంచేసి యున్న ప్రముఖ పుణ్య క్షేత్రమైన సాగరమాత దేవాలయ మహోత్సవాలను నేటి నుంచి మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. భక్తుల కోర్కెలు తీర్చే తల్లి సాగర మాత ఆలయం రాష్ట్రంలోనే విశిష్టత కల్గిన దేవాలయంగా పేరుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు ఆలయానికి నిత్యం తరలి వస్తుంటారు. నాగార్జునసాగర్ జలాశయం ఒడ్డున వెలసిన మేరీమాత, సాగరమాత పేరుతో క్రైస్తవులతో పాటు హిందువులు, ముస్లింలు తదితర అన్ని మతాల వారి నీరాజనాలను అందుకుంటోంది. భారతీయ సంప్రదాయ రీతులలో నిర్మించిన తొలి క్రైస్తవ మందిరంగా సాగరమాత ఆలయం పేరు గాంచింది. ధూప, దీప నైవేధ్యాలు, తలనీలాలు, మొక్కులు చెల్లించుకొనే కార్యక్రమాలన్నీ పూర్తిగా హిందూ పద్ధతిలో జరిగే క్రైస్తవ ఆలయం ఇది. ఈ మందిరానికి 1977 అక్టోబర్ 10వ తేదిన



అప్పటి గుంటూరు మండల పీఠాధిపతి కాగితపు మరియదాసు ప్రారంభోత్సవం చేశారు. దీని నిర్మాణానికి మరియదాసుతో పాటు ముమ్మడి ఇగ్నేషియన్, తానుగుండ్ల బాలశౌరి విశేషమైన కృషి చేశారు. ఉత్సవాల నేపద్యంలో విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో మార్చి 7వ తేది నుంచి 9వ తేది వరకు సాగరమాత పుణ్యక్షేత్రంలో దివ్య సత్ప్రసాదన నిత్య ఆరాధనలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరపబడతాయి. ఉదయం 5.30 నిమిషాలకు సాగరమాత విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్, 6.30గంటలకు గురుశ్రీ



జోసెఫ్ తంబి అన్నెంచే దివ్యబలిపూజ, 10 గంటలకు గోరంట్ల గురుశ్రీ గోపు జోసెఫ్ జపమాల, స్తుతి ఆరాధన, మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నదాన కార్యక్రమం 2 గంటలకు గురుశ్రీ గోపు జోసెఫ్ వాక్య పరిచర్య, స్వస్థతా ప్రార్థనలు, 5.30 గంటలకు గురుశ్రీ అల్లం చిన్న శౌరెడ్డిచే దివ్యబలిపూజ, వాక్యపరిచర్య, 7.30 గంటలకు క్రొవ్వొత్తులతో తేరు ప్రదక్షిణ, రాత్రి 8 గంటలకు సాగరమాత కళాకారుల బృందంచే సంసోను డెలీల బుర్రకథ, రాత్రి రక్తబలి బైబిల్ నాకటం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇదే తరహాలో 8, 9 తేదీలలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## ఈ నెల 10న బీబీనగర్‌కు 30వ అఖండ జ్యోతి

*బీబీనగర్, మార్చి 7 ప్రభాతవార్త*



30 సంవత్సరాల క్రితం దివంగత మంతెన రామలింగరాజు వారి వజ్ర సంకల్పంతో హైద్రాబాద్‌లోని బర్కత్‌పుర నుంచి ప్రారంభమైన శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి అఖండ జ్యోతి యాత్ర ఆయన మరణానంతరం ఆయన కుమారుడు మంతెన నాగరాజు సారథ్యంలో ప్రతి ఏటా శివరాత్రి పర్వతినం ప్రారంభమయ్యే ఈ యాత్ర బీబీనగర్ మండల కేంద్రానికి ఈ నెల 10న రానున్నట్లు అఖండ జ్యోతి యాత్ర కమిటీ ఎగ్జిక్యూటీవ్ ప్రసిడెంట్ కాసుల సత్యనారాయణగౌడ్ తెలిపారు. ఈ నెల 8న శివరాత్రి రోజు బర్కత్‌పురలోని యాదగిరి భవన్ నుంచి ప్రారంభమై ఈ నెల 11న సాయంత్రం యాదగిరిగుట్ట ఆలయానికి చేరుకుంటుందని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి అఖండ జ్యోతి యాత్రకు స్వాగతం పలకనాలి ఆయన కోరారు.

# నేడు ఉమామహేశ్వర కల్యాణ మహోత్సవం

*బీబీనగర్, మార్చి 7 ప్రభాతవార్త*

మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో గల అతి పురాతన ఆలయాలైన అక్కన్న మాదన్నలు నిర్మించిన శ్రీ ఉమామహేశ్వర ఆలయాలు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాల్లో ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో గురువారం గణపతిపూజ, స్వస్తి వాచనము,అంకురార్పణతో త్సవాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం రుద్రాభిషేకాలు, స్వామి వారి అలంకరణ, శ్రీ పార్వతీ అమ్మవారి అలంకరణ సాయంత్రం స్వామి వారి ఎదుర్కోలు అనంతరం శ్రీ ఉమామహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ దండెం ప్రభాకర్, మేనేజర్ రుద్ర వెంకటేశంలు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు వారు తెలిపారు. ఈ నెల 9న శనివారం రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో ఉదయం తెల్లవారు జామున శ్రీ వేణుగోపాల స్వామి దివ్య విమాన రథోత్సవాన్ని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించనున్నారు.





నాలుగు రోజులుగా నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచు దేవరకొండ వేణుగోపాల్, ఉత్సవ కమిటీ సభ్యులు కందడి రమణమ్మ బాల్‌రెడ్డి, కవాడపు శివారెడ్డి, ఐజి జస్వంత్‌సింగ్, దండం రవీందర్, గాండ్ల నగేష్, మునిగళ్ల కొండల్, శృంగారం శ్రీమన్నారాయణచార్యులు, నాయకులు మూలస్వామి, కందాడి భూపాల్‌రెడ్డి తదితరులున్నారు.

## ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి: మాజీ ఎమ్మెల్యే భగత్


*హాలియా, ప్రభాతవార్త, మార్చి 7:*



ఎల్‌అర్‌ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హాలియా ప్రధాన సెంటర్‌లో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఎల్‌అర్‌ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని కోరుతూ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపాల్ కమీషనర్ మున్వర్‌అలీకి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పాఈర్ట అబద్దపు హామీలతో అధికారంలోఒకి వచ్చింనది, వంద రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి కాలం వెల్లబుచ్చుతుందని ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు ప్రజలు పక్షాన కొట్లాడడానికి బీఆర్ఎస్ పార్టీ సిద్దంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జెడ్ఈ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ట్రైకార్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, తాటి సత్యపాల్, పిడిగం నాగయ్య, రవినాయక్, వడ్డే సతీష్‌రెడ్డి, కౌన్సిలర్ నల్లగొండ సుధాకర్, బొల్లం రవి, బిక్షానాయక్, సురభి రాంబాబు, జానయ్య, బందిలి సైదులు, లక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ మధవరెడ్డి 24వ వర్ధంతి వేడుకలు

*చౌటుప్పల్, మార్చి 7 ప్రభాతవార్త*



స్వర్గీయ హోం శాఖా మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి 24వ వర్ధంతి వేడుకల సందర్భంగా గురువారం టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో ఉన్న మాధవరెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివా అర్పించారు. మండల పార్టీ అధ్యక్షులు ఎండి.హన్నుబాయి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నల్ల పర్వతాలు, గుమ్మడి అంజిరెడ్డి, సిలివేరు నర్సింహా, నల్ల పర్వతాలు, అశోక్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, తడక కోటేశ్వర్, రాంరెడ్డి భిక్షపతి, పాండు, జంగయ్య, నిస్సార్, భూపాల్, గణేష్ తదితరులున్నారు. అదే విధంగా మాధవరెడ్డి అభిమానులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, ఎడ్ల మహేందర్‌రెడ్డి, బొబ్బిళ్ల మురళి, గోశిక రవి, ఊదరి నర్సింహా తదితరులున్నారు. అదే విధంగా దండుమల్కాపురంలోని మాధవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. వేడుకల్లో దేప శ్యామ్‌సుందర్, బుర్ర అయోద్య, ఎండి.సాధిక్, జింక ముత్యం, మొగిలి రాజిరెడ్డి, సిలివేరు భిక్షపతి, చందుపట్ల సాయి, దౌడి లింగస్వామి, గుండ్ల లింగస్వామి, సత్యబోయిన మల్లేశం తదితరులున్నారు.

## మహిళా వృద్ధాశ్రమ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

*చౌటుప్పల్, మార్చి 7 ప్రభాతవార్త*

వృద్ధాప్యంలో నీడ లేని అభాగ్యులైన మహిళలకు అండగా నిలిచి వారికి ఆశ్రమం కల్పించేందుకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేసన్ ఆర్థిక సహకారంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మీలు జనగాంలో రూ.14 కోట్లతో నిర్మించిన రుద్రమాదేవి



మహిళా సొసైటీ మహిళా వృద్ధా శ్రమం గురువారం ప్రారంభించారు. ఈ వేడుకలకు చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, నాయకులు ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, అంతటి బాలరాజు, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, రావుల సా ్వమి, పందుల రాజేష్, కొండూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి మాదవరెడ్డికి ఘన నివాళులు

*బీబీనగర్, మార్చి 7 ప్రభాతవార్త*



దివంగత మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి 24వ వర్దంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఘట్కేసార్‌లోని స్థూపానికి జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమామాధవ రెడ్డిలు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, కాసుల సత్యనారాయణ, ఎండి.సలీంఖాన్, గోపాల్‌రెడ్డి, అంజయ్య, పాండు, మోహన్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు మన్నె సంజీవరావు, భాస్కరరెడ్డి, వీరేశం, రామస్వామి, బాలయ్య, నర్సింహా,వెంకటేశం, లాలయ్య, వెంకటేశం, భాస్కర్‌గౌడ్ తదితరులున్నారు.

# నిషేధిత డ్రగ్స్ పట్టివేత

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*







ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నల్లగొండ ఆదేశాల ప్రకారం సూర్యాపేట జిల్లా డిపిఈఓ పర్యవేక్షణలో గురువారం పట్టణంలోని మెడికల్ షాపులపై దాడులు నిర్వహించి నిషేధిత డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు మట్టంపల్లి మండల కేంద్రంలోని న్యూ దుర్గాభవాని మెడికల్ షాప్ యజమాని రమావత్ రవీందర్ ఇంటి వద్ద టాసెక్స్ సిరప్, నైట్రావేట్ టాబ్లెట్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. వారిని విచారించిన అనంతరం వారు తెలిపిన సమాచారం ప్రకారం పట్టణంలోని శ్రీ వెంకట సాయి సర్జికల్ అండ్ మెడికల్ డిస్ట్రిబ్యూషన్ సాయి దుర్గ ఫార్మా డిస్ట్రిబ్యూషన్‌లపై దాడులు నిర్వహించి అమ్మకాల వివరాలను సేకరించినట్లు తెలిపారు. ఈ డ్రగ్స్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందజేయవలసిందిగా వారికి నోటీసు ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు మాట్లాడుతూ.. కోదాడ పట్టణ పరిసర ప్రాంతాలలో యువకులు, గంజాయి డ్రగ్స్ నిషేధిత సిరప్‌లను వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వీటి వినియోగం ద్వారా యువకులు తమ జావితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు. ఇలాంటి మత్తు పదార్థాలను విక్రయించిన, నిలువ ఉంచిన వినియోగానికి ప్రేరేపించిన సదరు వ్యక్తులపై దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులలో ఎక్సైజ్ సీఐ శంకర్, ఎస్ఐలు రామకృష్ణ, గోవర్ధన్, యాదయ్య, సూర్యపేట డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ సురేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

*నడిగూడెం, మార్చి07, ప్రభాతవార్త :*



ఇండ్లు లేని పేదలందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5లక్షలు విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని రామాపురం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. పదేండ్లుగా ఏ ఒక్క పేద కుటుంబానికి గత పాలకులు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, అద్దె ఇండ్లలో ఉంటున్నారని అన్నారు. ప్రభుత్వ భూములు గుర్తించి ఇండ్లు లేని పేదలందరికి ఇండ్ల స్థలాలను పంపిణీ చేయాలన్నారు. నివాస ప్రాంతాల్లో మౌళిక సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఇండ్ల స్థలాలకై ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, సత్యం, జానయ్య, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సహజ పద్ధతులతో సమీకృత వ్యవసాయం

**నడిగూడెం, మార్చి07, ప్రభాతవార్త :** సహజ సిద్ద పద్దతులతో సమీకృత వ్యవసాయం చేయవచ్చునని ఆదర్శ రైతు వీ.శేషుకుమార్ అన్నారు. నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయంపై రైతులకు



అవగాహన కల్పించారు. రైతులు తక్కువ భూమిలో ఎక్కువ పంటలు సాగు చేసి ఆదాయం పొందవచ్చునని అన్నారు. సహజ సిద్ద పద్దతులతో సమీకృత వ్యవసాయం చేసే విధానాలను వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుండు శ్రీనివాస్, రైతులు వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, జాని, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# తండాలో నెలకొన్న విషాధఛాయలు

-చిల్లకళ్ళు రోడ్డు ప్రమాదంలో మహిళ కూలీ మృతి

-మరో నలుగురికి తీవ్రగాయాలు

*నడిగూడెం, మార్చి07, ప్రభాతవార్త :*

మండలంలోని ఎక్‌లాక్‌ఖాన్‌పేట తండాకు చెందిన వాసులు కృష్ణ జిల్లా చిల్లకల్లు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళా కూలీ మృతిచెందగా మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. తండా వాసుల కథనం ప్రకారం సంఘటన పూర్వ్యఫలాలు ఇలా ఉన్నాయి. తండా నుండి నిత్యం మిరపచేన్‌లో పనిచేసేందుకు పలువురు కూలీలు ఆటోలో వెళ్ళి వస్తుంటారు. నిత్యం వెళ్ళినట్టుగానే గురువారం కూడా కూలీ పని నిమిత్తం ఆటోలో వెళ్తుండగా ప్రమాదవశాత్తు ఆటో పల్టీ కొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న ఒక మహిళా కూలీ మృతిచెందగా మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. లావుడియా వరమ్మ (35) మృతిచెందారు. లావుడియా అన్లీ, రాధిక, కమలమ్మ, కాంతమ్మలు తీవ్రంగా గాయపడడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు. జరిగిన సంఘటన మండలంలో దావణంలో వ్యాపించింది. ఎక్‌లాస్కాన్‌పేట తండాలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. ఎక్కడ చూసినా ఇదే సంఘటననే చర్చనీయాంశమైంది. జరిగిన సంఘటన తెలుసుకున్న తండా వాసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని తీవ్రవిచారాన్ని వ్యక్తం చేశారు. సంఘటన చూసిన కన్నీటిపర్యంతమయ్యారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీ.వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ దేవబత్తిని రమేష్‌ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు గడ్డం మల్లేష్‌యాదవ్, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. మృతిచెందిన వరమ్మ కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. ప్రభుత్వం తరుపున బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

# పోస్టుల సంఖ్య పెంపుకు డిమాండ్

*నడిగూడెం, మార్చి07, ప్రభాతవార్త :*



గ్రూప్2, గ్రూప్ 3, నోటిఫికేషన్‌లను ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో పోస్టుల సంఖ్యను పెంచాలని నిరుద్యోగ జేఏసీ నాయకులు బెల్లంకొండ నవీన్ కోరారు. రెండేండ్లుగా ఉద్యోగ నోటిఫికేషన్‌లు లేక నిరుద్యోగులు ఎంతో నష్టపోయారని అన్నారు. 2022లో ప్రకటించిన పోస్టులు మాత్రమే తిరిగి నోటిఫికేషన్‌లో పేర్కొనడం సమంజసం కాదని అన్నారు. 2వేల నుంచి 3 వేల వరకు పోస్టులను పెంచాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల సంఖ్యను పెంచాలని అన్నారు. సంవత్సరానికి 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో పోస్టుల సంఖ్య పెంపు అవసరం అన్నారు. పాత నోటిఫికేషన్ ప్రకారమే పరీక్ష తేదీలను ప్రకటించడం సరైంది కాదని అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు.

# శిధిలావస్థకు చేరిన పిఎసిఎస్ భవనం

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*




కోదాడ పిఎసిఎస్‌కు అనుబంధంగా మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనం పూర్తిగా శిధిలావస్థకు చేరి ఉపయోగంలో లేకుండా తయారైంది. 1984లో రైతులకు సంబంధించి ఎరువులను నిల్వ చేయడానికి కార్యాలయ నిర్వహణ కోసం భవనాన్ని నిర్మించడం జరిగింది. 15 సంవత్సరాలుగా భవనం శిధిలమవుతూ వచ్చింది. గత ఐదారు సంవత్సరాలుగా స్లాబ్ పెచ్చులు ఊడిపోవడం రోడ్డు ఎత్తుకంటే భవనం కిందికి ఉండడంతో వర్షపు నీరు భవనంలో చేరడం ఎరువులు చెడిపోవడం తదితర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 29న సంఘ కార్యాలయంలో ఈ భవనం వల్ల జరుగుతున్న ఇబ్బందులను సంఘ సభ్యులకు తెలిపి భవనాన్ని కూల్చి వేసేందుకు అనుమతి కోసం తీర్మానం చేసినట్లుగా ఆయన తెలిపారు. ఈ మేరకు కూల్చేవేత అనుమతికై పంచాయతీరాజ్ ఇంజనీర్‌కు లేఖను రాసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న భవనం సుమారు 830 గజాలలో ఉన్నందున పునర్నిర్మాణంలో సహకార సంఘ భవనంతో పాటు ప్రధాన రహదారి వెంబడి వ్యాపార సముదాయంతో కలిపి నిర్మించేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీంతో సంఘానికి పూర్తి కాలపు అదనపు ఆదాయం సైతం లభిస్తుందన్నారు. త్వరలో ప్రభుత్వం నుండి ఈ భవనానికి సంబంధించి కూల్చివేతకు, పునర్నిర్మాణానికి అనుమతులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## కోదాడ వార్త



# బెడెం బావి పనులను పరిశీలించిన ఎంపీడీవో

*చిలుకూరు,మార్చి07, ప్రభాతవార్త :*



చిలుకూరు మండల కేంద్రంలోని ఏజే నగర్ కాలనీలో సాగునీటి సమస్య ఏర్పడడంతో అధికారులు చొరవతో బెడెంబావి పూడిక తీత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గురువారం బావిపూడిక తీత పనులను ఎంపీడీవో గిరిబాబు, పంచాయతీ సెక్రటరి షంబ్రోద్దిన్‌లు పరిశీలించారు. భూగర్భజలాలు ఎండిపోవడంతో నీటి సమస్య ఏర్పడిందని కాలనీతో పాటు గ్రామంలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

-మున్సిప్ చైర్మన్ సామినేని ప్రమీల

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తేనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కమిషనర్ రమాదేవితో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, కమీషనర్; మున్సిపల్ మహిళా కౌన్సిలర్లను, మహిళా పారిశుద్ధ్య కార్మికులు, ఆర్పీలు, మున్సిపల్ మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళలు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొల్లా ప్రసన్న లక్ష్మీ, తిపిరిశెట్టి సుశీల, మేదర లలిత, కట్టెబోయిన జ్యోతి, కర్రీ శివ, బెజవాడ శిరీష, కోఆప్షన్ సభ్యురాలు వంటేపాక జానకి, మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవం

**నడిగూడెం, మార్చి07, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నడిగూడెం మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా మహిళా దినోత్సవాన్ని



జరుపుకోనున్నారు. ఒక రోజు ముందుగానే కార్యాలయంలో మహిళలను సన్మానించారు. తహసిల్దార్ హేమమాలిని, ఏపీయం రామలక్ష్మి, మహిళలను సన్మానించి మాట్లాడారు. మహిళలను హక్కులను ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని అన్నారు. మహిళా సాధికారత సాధించాలన్నారు. నేటి సమాజంలో మహిళలు పురుషులతో పాటు సమానంగా పోటీ పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు రాజ్యం, కార్యదర్శి సరోజనమ్మ, జ్యోతి, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా ఆధ్వర్యంలో ధాయా సోమేశ్వరాలయానికి ఉచిత బస్సులు

నల్లగొండ అర్బన్, మార్చి 07, (ప్రభాతవార్త):-




ఈ నెల 8వ తేదీ మహాశివరాత్రి పురస్కరించుకొని పానగల్లోని శ్రీ ధాయా సోమేశ్వర ఆలయంలోని యుక్కంటి దర్శనానికి వచ్చె భక్తుల సౌకర్యానికి ట్రస్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత బస్సులు గురువారం న్యూస్ స్కూల్ ఆవరనలో ట్రస్మా జిల్లా సెక్రటరీ జి.వీరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు, వృద్ధులు, మహిళలు ధాయా సోమేశ్వరాలయానికి చేరుకొని స్వామిని దర్శించుకునేందుకు ఈ సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సౌకర్యాన్ని అందరు నినియోగించు కోవాలని ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గంట్ల అనంతరెడ్డి తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా శివరాత్రి సందర్భంగా ఉచిత బస్సులు నడపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా కార్యదర్శి జి.విరావు, పట్టణ అధ్యక్షులు ఎమ్.డి అజిత, బిక్షం, రవి, పర్వత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తాసిల్దార్‌కు వినతి పత్రము అందజేత

మర్రిగూడ, మార్చి 07, (ప్రభాతవార్త):-



మర్రిగూడ మండలం ఖుదాభాక్ష్ పల్లి గ్రామం సిపిఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో 1996 సంవత్సరంలో ఉన్న ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు సీలింగ్ పట్టాలు ఇచ్చిన భూమిని 2014లో అక్రమంగా తొలగించారు కావున నిరుపేద రైతులు ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీల కుటుంబాలు వారు గొర్రెల పెంపకం, పాడి పశువులు, మేకలకు, వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవారు వారి గోడును అనేక మార్లు మాఠ్టిగూడ మండల ఎమ్.ఆర్.వొ గారికి, కలెక్టర్ గారికీ, వినతి పత్రాలు, దర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. అయిన పేద రైతులకు కన్నీరే చేరగా ఈ యొక్క ప్రభుత్వము అయిన పేద రైతులకు గతంలో ఉన్న రికార్డ్ పరిశీలన చేసి పేద రైతులకు న్యాయం చేసి పట్టా పాస్‌బుక్‌లు ఇవ్వగలరని ఈ రోజు సి.పి.ఐ ఖుదాభక్ష్ పల్లి గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం డిప్యూటీ తాసిల్దారు తారక రామన్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా యూత్ అధ్యక్షుడు బూడిద సురేష్, ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం

మన ప్రాణ దాతలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు మెరుగుమల్ల రాజ్

**నకిరేకల్, మార్చి 07, ప్రభాతవార్త:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కృష్ణ జిల్లా, విజయవాడ పట్టన కేంద్రం యణమలకుదురు దొంక ప్రాంతానికి చెందిన గుణాల దీపక్ ప్రశాంతిల కూతరు కార్తీక గత 2 సం॥ల నుండి బ్రెయిన్ క్యాన్సర్‌తో బాధపడుతూ వైద్య చికిత్స నమిత్తం ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తుండగా వైజాగ్ ఏహెచ్ ఓ ఫౌండేషన్ ఫౌండర్ కిషోర్ మన ప్రాణ దాతలు ఫౌండేషన్‌కి సమాచారం అందించగా బాధిత కుంటుంబ సభ్యులతో మాట్లాడి నిజ నిర్ధారణ చేసుకొని సహాయం అవసరం అని నిర్ణయించుకొని గత 5 రోజులు స్టేటస్ పెట్టి ఫండింగ్ చేయగా వచ్చిన అమౌంట్ మొత్తం 16,000/- రూపాయలు అలాగే నా చిన్ననాటి ప్రాణమిత్రుడు బొప్పని నవీన్ వారి పరిస్థితి చూసి మానవతా దృక్పధంతో స్పందించి, మనసు చలించి వెంటనే 2,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ గొప్ప కార్యక్రమములో భాగస్వాములు అయి సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు మెరుగుమల్ల రాజ్, బొప్పని నవీన్ పాల్గొన్నారు.



# ఏ.ఎన్.మ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

నలగొండ అర్బన్, మార్చి 07, (ప్రభాతవార్త):-




నేషనల్ హెల్త్ మిషన్ పథకంలో పనిచేస్తున్న 2వ ఎ.ఎన్.మ్ ఇతర ఉద్యోగులందరిని ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న 3నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని లేనిపక్షములో నిరవధిక సమ్మె చేస్తామని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం డీఎంహెచ్ఓ కార్యాలయం ముందు ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే ఏ విధంగా బ్రతకాలో ప్రభుత్వ ఆలోచన చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరి మీద ఒకరు నెట్టుకుంటూ కాలం వెళ్ళబస్తున్నారు తప్ప ఏఎన్ఎంల గురించి పట్టించుకోవడంలేదని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు. గత 20 సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ అందించడంలో ఎన్‌హెచ్‌ఎం స్కీంలో పనిచేస్తున్న ఉద్యోగులు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారు, ప్రభుత్వం వీరిని శ్రమదోపిడికి గురిచేస్తుందని అన్నారు. నేటి వరకు హామీని అమలు చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎమ్ ఎన్ఎచ్ఎమ్ యూనియన్ నాయకులు కతుల రవికుమార్, డాక్టర్ సైదయ్య, గీతా రాణి అన్న పూర్ణ సరిత అరుణ మేరీ హైమావతి సునీత సైదమ్మ సుజాత తదితరులు పాల్గొన్నారు. అనంతరం వివిద డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిఎంహెచ్‌వో కొండలరావుకు అందజేశారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

మహిళలు స్వశక్తితో ఎదగాలి

బ్రైట్ కంప్యూటర్స్ ఇనిస్టిట్యూట్ తాజ్ ఉన్నిసా



**దేవరకొండ, మార్చి 7,ప్రభాతవార్త:** మహిళలకు సామాజిక, ఆర్థిక సాధికారతతో పాటు రాజకీయ సాధికారత సాధించాలని, మహిళలే ఈ సృష్టికి మూల కారణమని వారి ఓర్పు సహనం కుటుంబ ఎదుగుదలతో వారి పాత్ర మహా గొప్పదని మహిళలను గౌరవించే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని దేవరకొండ పట్టణానికి చెందిన ప్రముఖ బ్రైట్ కంప్యూటర్స్ ఇన్‌స్టిట్యూట్ ఇంచార్జి తాజ్ ఉన్నిసా తెలిపారు. ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బ్రైట్ కంప్యూటర్స్ ఇనిస్టిట్యూట్‌లో మహిళా మణులందరు కలిసి ఆటపాటలు నిర్వహించి, కేక్‌కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తాజ్ ఉన్నిసా మాట్లాడుతూ మహిళలు తమ హక్కులను గుర్తించి మహిళా సమానత్వం సాధికారత, సామాజిక మార్పుపై అవగాహనతో పాటు వీటి సాదన కోసం ఉద్యమించవలసిన కర్తవ్యాన్ని గుర్తు చేసుకొని మహిళలు సాధించిన విజయాలను గుర్తించి వారిని గౌరవించుకోవడం మన బాధ్యత అని అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా రాజకీయ రంగంలో రాణించేందుకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రైట్ కంప్యూటర్ అధ్యక్షులు మొహమ్మద్ మహెమూద్, బీబీ ఫాతిమా, షీరిన్, ఆయేషా, సమీనా, షీఫా, ఉజ్మా, నూరిన్, కళ్యాణి, జయ తదితరులు ఉన్నారు.

## ఎల్ఆర్ఎస్ పై రాష్ట్ర ప్రభుత్వం రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తోంది

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



**నల్లగొండ, మార్చి 07, ప్రభాతవార్త:-** ఎల్ఆర్ఎస్ పై కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నాల్కుల ధోరణితో వ్యవహరిస్తుందని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి విమర్శించారు. గురువారం ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని కోరుతూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హరిచందనకు వినతి పత్రం అందజేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని కోరారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎల్ఆర్ఎస్ పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క విమర్శించి నేడు అధికారంలోకి రాగానే మాట మార్చి దాదాపు రూ 20వేల కోట్ల రైతులు, పేద మధ్యతరగతి వర్గాల నుంచి వసూలు చేయాలని కుట్రలు పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి కోమటరెడ్డి వెంకటరెడ్డి గతంలో ఇట్టి విషయంపై కోర్టుకెళ్ళారని ఇప్పుడు వారి ప్రభుత్వమే ఎల్ఆర్ఎస్‌తో నడ్డి విరుస్తుంటే ఎక్కడికి వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు బీర పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూరెళ్ళ రజితకు ఉత్తమ ఏఎన్ఎం అవార్డు

నకిరేకల్, మార్చి7 (ప్రభాతవార్త



మండలంలోని మునిపంపుల గ్రామ పీహెచ్‌సి పరిదిలోని వెల్లంకి సబ్‌సెంటర్లో ఏ.ఎన్.ఎంగా పనిచేస్తున్న కూరెళ్ళ రజితకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి ఏ.ఎన్.ఎం అవార్డు దక్కింది. గురువారం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణవేణి, సీ.డబ్లూ.సి చైర్మన్ జయశ్రీ జిల్లా కేంద్రంలో ఈ అవార్డును రజితకు అ ందజేశారు. ఈ సందర్భంగా మునిపంపుల పి.హెచ్.సి పరిదిలోని ఏ.ఎన్.ఎంలు, డీ.ఎం అండ్ హెచ్.వో, వైద్యసిబ్బంది, వెల్లంకి, నర్సేనిగూడెం గ్రామాల ఆశాలు, అంగన్వాడీలు గ్రామప్రజలు రజితకు శుభాకాంక్షలు తెలిపారు.

## పదోవ పరీక్షలకు సిద్ధంగా ఉండాలి.

**నకిరేకల్, మార్చి 07, ప్రభాతవార్త:-** బి.జి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేసిన నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్, నకిరేకల్ మండలంలోని నోముల గ్రామంలోని హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి పదో తరగతిలో అందరూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనపర్చాలని సూచనలు చేసి అనంతరం పరీక్ష ప్యాడ్‌లను అందజేసిన గౌరవ ఎంపిపి మంచి మెరిట్ పాధించిన విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా ఉన్నత చదువులకు తోడ్పాటు కల్పిస్తామని సూచించిన ఎంపీపీ ఈ కార్యక్రమంలో సామ రవీందర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు బి.జి.ఆర్ వారు పాల్గొన్నారు.



# ఉపాధిహామీ పనులపై ప్రజా వేదిక

## ..వివరాలు వెల్లడించిన ఈజీఎస్ సిబ్బంది

## ...హాజరైన డీఆర్డీవో నాగిరెడ్డి



చింతపల్లి,7మార్చి,ప్రభాతవార్త: జాతీయ ఉపాధిహామి పథకం 13వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమంలో గురువారం చింతపల్లి మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఎప్రిల్ 1,2020నుండి 31 మార్చి2023 వరకు రూ.2.63 కోట్ల విలువగల జాతీయ ఉపాధిహామీ పథకం పనులు చేపట్టగా, ఆయా గ్రామాలలో తనిఖి బృందాలు పర్యటించి తనిఖిలు చేపట్టారు. మహాత్మా జాతీయ ఉపాధిహామీ చేపట్టిన సామాజిక తనిఖీల నివేదికలపై మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణలో గురువారం ప్రజా వేదికను నిర్వహించారు. డిఆర్డివో నాగిరెడ్డి సమక్షంలో మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధిహామి పనులకు సంబం దించిన నివేదికలను గ్రామాలవారిగా డిఆర్పిలు చదివి వినిపించారు. మండలంలోని 34 గ్రామ పంచాయతీలలో కూలీలు చేపట్టిన పనులతో పాటు హాజరైన కూలీలు,అవెన్యూ ప్లాంటేషన్‌లలో నాటిన మొక్కలు, ప్రస్తుతం ఉన్న మొక్కల వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా డిఆర్డీవో నాగిరెడ్డి ఉపాధిహామీ పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో అసిస్టెంట్ డిఆర్‌డివో నవీన్ కుమార్, ఏపివో రవీందర్, ఎంపిడివో సుజాత,ఎంపిఓ,ఏపివో శౌరిరెడ్డి,విజిలెన్స్ విభాగం ఫయాజ్, టెక్నికల్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు,పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ముస్తాభవుతున్న పేరూరు శివాలయం

### – 8 నుంచి 11 వరకు మహాశివరాత్రి ఉత్సవాలు

### – శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలిః రిక్కల కొండారెడ్డి, అలయ చైర్మన్



**హాలియా, ప్రభాతవార్త. మార్చి 7ః** అనుముల మండలం పేరూరు గ్రామంలో నేటి నుంచి 11వ తేదీ వరకు స్వయంభూ సోమేశ్వరస్వామి దేవస్థానంలో జరిగే మహాశివరాత్రి, కళ్యాణ మహోత్సవాలను విజయవంతం చేయాలని అలయ చైర్మన్ రిక్కలకొండారెడ్డి కోరారు. ఉత్సవాలకు అలయాన్ని ముస్తాభు చేసినట్లు తెలిపారు. 8వ తేదీన బ్రహ్మోత్సవాలు, స్వామి వారి అభిషేకాలు జాగరణ, రాత్రి హరికథ కాలక్షేపం, 9వ తేదీన ఉదయం 6 గంటలకు స్వామివారి కళ్యాణం, జిల్లా, గ్రామీణ స్థాయి మహిళా కోలాట పోటీలు, రాత్రి భక్తచింతామణి నాటకం, 8,9, 10 తేదీలలో నల్లగొండ జిల్లా గ్రామీణ స్థాయి పురుషుల కబడ్డీ పోటీలు, 10వ తేదీన అగ్నిగుండాలు, అర్కెస్ట్రా, 11వ తేదీన ముగింపు ఉత్సవాలు 9, 10 తేదీలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. శివరాత్రి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అయన వెంట ధర్మకర్తలు దుండిగల నర్సింహా, కొండోజు సైదాచారి, రిక్కల వెంకట్‌రెడ్డి, రిక్కల రామకృష్ణరెడ్డి, పీఈటీ యడవల్లి రాంబాబు తదితరులు ఉన్నారు.

# కన్నుల పండుగగా ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు



**చౌటుప్పల్, మార్చి 7 ప్రభాతవార్త:** చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు గురువారం కన్నుల పండగగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో మొదటి రోజు గణపతి పూజ, స్వస్తి వాచనము. హోమం, ధ్వజారోహణము తదితర ధార్మిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. వేద పండితులైన పెద్ద సుధాకర్‌శర్మ, పెద్ది క్రిష్ణ కిషోర్‌ల పర్యవేక్షణలో నిర్వహించిన వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి–సంధ్యారాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50వ స్వర్ణోత్సవాలను స్థానిక గాంధీ పార్కులో శుక్రవారం రాత్రి శివ పార్వతుల కల్యాణోత్సవాలను ఉప్పల కృష్ణ కటుంబ సభ్యుల చేత కన్నుల పండుగగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్, పోలోజు శ్రీలత శ్రీనివాసచారి, గుర్రం వెంకటేశం, తూర్పాటి నర్సింహా, మంచికంటి భాస్కర్‌గుప్తా, బొడిగె బాలక్రిష్ణగౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, ఉప్పల అశోక్, ఉప్పల కేదార్, కాసుల వెంకటేశం, ఊడుగు వెంకటేశం, బొబ్బిళ్ల శ్రీరాములు, ఊడుగు రమేష్, గుజ్జుల రవీందర్‌రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ, ముత్యాల మోహన్‌రెడ్డి, దాచెపల్లి శ్రీను, హరిశంకట్, గోశిక నర్సింహా, బాలరాజు, ఊర కృష్ణమూర్తి, భువనగిరి శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, కాసుల రఘు, తాడూరి పరమేష్, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, దాడి సురేందర్‌రెడ్డి, దాచెపల్లి విజయ్, గడ్డం రఘుపతి, చింతల కరుణ, బొడ్డు నిర్మలమ్మ, బొబ్బిళ్ల మాధవి, యాట మణిమాల తదితరలు ఉన్నారు.

.

# బిఆర్ఎస్ పార్టీకి సంజయ్ దాస్ గౌడ్ రాజీనామా

చిట్యాల, మార్చి 07, ప్రభాతవార్త:



తెలంగాణ సీనియర్ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గత 20 సంవత్సరాలకు పైగా బిఆర్ఎస్ పార్టీలో సీనియర్ నాయకునిగా మాజి మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి ముఖ్య అనుచరునిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సన్నిహితునిగా పేరున్న సంజయ్ దాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జరుగుతున్న పరిణామాల విషయంలో తీవ్ర అసంతృప్తికి గురై రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 20 సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీలో ఉంటూ పది సంవత్సరాలు ఉద్యమ సమయంలో పది సంవత్సరాలు అధికారంలో పార్టీ ఉన్న తనకు ఎటువంటి న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక కేసులు నమోదయి జైలుకు పోయిన సీనియర్ ఉద్యమ నాయకుడిగా ప్రజల్లో గుర్తింపు ఉన్న పార్టీలో సరియైన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. విద్యార్థి సంఘం నాయకుడిగా మొదలైన రాజకీయ నియోజకవర్గ ఇంచార్జిగా నాలుగు పర్యాయాలు పనిచేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తనకు నామినేటెడ్ పదవి అవకాశం కల్పించాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసిన తనకు అవకాశం కల్పించలేదని వాపోయారు.

# మహిళలు లేనిది మనుగడ లేదు

డిపిఓ కె.మురళి

కేతేపల్లి, మార్చి 07,ప్రభాతవార్త:



మహిళలు లేకుంటే సమాజంలో మనుగడే లేదని జిల్లా పంచాయతీ అధికారి కె. మురళి అన్నారు. కేతేపల్లి గ్రామపంచాయతీ పరిశీలనకు వచ్చిన ఆయన మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ మహిళా కార్మి కులను శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు దూసుకుపోతున్నారని, మానసికంగా మహిళలు బలాఢ్యులని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకన్న, ఎలక్ట్రీషన్ ఏ.ప్రవీణ్, కారోబార్ ఆశీర్వాదం, వాటర్‌మెన్ ఎం.సైదులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గౌరయ్య మృతికి దైద రవీందర్ నివాళి

**చిట్యాల రూరల్, మార్చి 07, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు శివశెట్టి గౌరయ్య గత నెల 25వ తేదిన గుండెపోటుతో మృతి చెందాడు. గురువారం మృతుడి కుటుంబ సభ్యులు ఓ ఫంక్షన్ హాలులో నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి హాజరై గౌరయ్య చిత్రపటం వద్ద పూలు వేసి అంజలి ఘటించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్నిచ్చి, సానుభూతి తెలిపారు. ఆయన వెంట గ్రామశాఖ అధ్యక్షులు నమ్మల విజయ్ కుమార్‌గౌడ్, మాజీ సర్పంచి ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు బండ కిష్టయ్య, దుబ్బ కుమారస్వామి, బత్తుల సత్తయ్యగౌడ్, బండ అంజయ్య, కామాటి లింగయ్య, బత్తుల మల్లేష్ గౌడ్, గోపగోని నర్సింహ్మా, దోర్నాల రామచంద్రం, బొమ్మిడి సంజీవరెడ్డి అన్నెబోయిన రమేష్, వరకాంతం అంజిరెడ్డి, చెరుకు రామలింగం, నక్కెర్తి శ్రీనివాస్, ఏసిరెడ్డి రంగారెడ్డి, మిద్దెల మధు, గంగాపురం సత్యనారాయణ, చెరుకుపల్లి బాబు, బొడిగె రామకృష్ణ, శివశెట్టి బాస్కర్, ప్రసాద్, సుశాంత్, జశ్వంత్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి మండల అధ్యక్షులుగా సుర్వి రాజుగౌడ్

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 7 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండల బిజెపి అధ్యక్షులుగా సుర్వి రాజుగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ దేశంలో ముచ్చటగా మూడో సారి మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ఇందుకోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన కాసం వెంకటేశ్వర్లు, గంగిడి మనోహర్‌రెడ్డి, దోనూరి వీరారెడ్డి, దూడల భిక్షంలకు కృతజ్ఞతలు తెలిపారు.

# బిసి గురుకులంలో రక్తదాన కార్యక్రమం

నాగార్జునసాగర్, మార్చి 07,ప్రభాతవార్త:

నాగార్జునసాగర్‌లోని బిసి గురుకుల డిగ్రీ కళాశాలలో స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాన్ని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రచారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ముఖ్య అతిథిగా హాజరైన రజనీకాంత్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటిపి రమేష్, శ్రీకాంత్ సామాజిక కార్యకర్త గోరింట శివరాం ప్రసాద్, డాక్టర్ జయంత్, నర్సులు నాగమణి, అశ్విని, వీరబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతా

## ఎమ్మెల్యే వేముల వీరేశం

*చిట్యాల, మార్చి 07, ప్రభాతవార్త:*

చిట్యాల పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని 4వ వార్డులో గల సిరి వెంచర్ నుండి జాతీయ రహదారి వరకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.25లక్షల వ్యయంతో నిర్మించనున్న స్ట్రోం వాటర్ డ్రైన్ నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చిట్యాల మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా అని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తిలేదన్నారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని అన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, జెడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి, వైస్ చైర్మన్ కూరేళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు జడల పూలమ్మ చిన్నమల్లయ్య, జమాండ్ల జయమ్మ శ్రీనివాస్‌రెడ్డి, జిట్టా పద్మ బొందయ్య,



కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, రెముడాల లింగస్వామి, పాటి మాధవరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినరసింహ, నాయకులు కుక్కల మోహన్, జంపాల వెంకన్న, ఏర్పుల పరమేష్, ఎద్దులపురి కృష్ణ, బొబ్బలి రామ్‌రెడ్డి మున్సిపల్ కమీషనర్ వీరేందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

*చిట్యాల రూరల్, మార్చి 07, ప్రభాతవార్త:*



మహిళలు ఏ రంగంలో కూడా తక్కువ కాదని నిరూపిస్తున్నారు. మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ అన్నారు. చిట్యాల మండలం బొంగోని చెర్వు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై స్థానిక మహిళలతో కేక్ కట్‌చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల ప్రాధాన్యతను వివరించారు. పోటీ ప్రపంచంలో పురుషులకు సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. పిల్లలకు నైతిక విలువలు కలిగిన విద్యనందించి వారిని ఉన్నత స్థానాలకు ఎదిగేలా ప్రోత్స హించాలని మహిళలకు సూచించారు. పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేష్ మాట్లాడుతూ మహిళల హక్కులను కాపాడుటలో ప్రజా సంఘాలు, ప్రభుత్వాలు, పౌరులు తమ వంతు బాధ్యతను నెరవేర్చాలన్నారు. యువత చెడు మార్గంలో పోకుండా కాపాడుకునే బాధ్యత తల్లిదండ్రులదేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, విద్యా వాలంటీర్ కట్ట సంధ్య, అంగన్వాడీ టీచర్ కట్ట యాదమ్మ, గ్రామస్తులు అరుణ, సుగుణమ్మ, సుమలత, ముత్తమ్మ, అనిత, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెల్ల రేషన్ కార్డు లేని పేదలందరికీ సబ్సిడీ గ్యాస్ ఉచిత కరెంటు ఇవ్వాలి

## వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

*కేతేపల్లి, మార్చి 07, ప్రభాతవార్త:*

తెల్లరేషన్‌కార్డు లేని, అర్హత కలిగిన వ్యవసాయ కార్మికులందరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్యుత్తు, సబ్సిడి గ్యాస్ ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య ప్రభుత్వాన్ని కోరారు. గురువారం కేతేపల్లి మండలంలోని కొండకిందిగూడెం గ్రామంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన సంఘ సభ్యత్వం చేర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అర్హత కలిగిన పేదలందరికీ ఉచిత విద్యుత్ సబ్సిడి గ్యాస్ ఇల్లు లేని పేదవారికి ఇంటి స్థలంతో పాటు ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పడం మూలంగా వ్యవసాయ కార్మికులంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారని వెంటనే ఆ మాటను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని కోరారు. జిల్లాలో కరువు తీవ్రంగా ముందుకు వస్తున్న పరిస్థితి ఉన్నదని అక్కడక్కడ పంట పొలాలు ఎండిపోతున్నాయని వాటన్నింటిని ప్రభుత్వ అధికారులు



అంచనా వేసి వారికి నష్ట పరిహారం అందించే విధంగా తగు చర్యలు తీసుకొని, రైతాంగాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చినవెంకులు, జిల్లా సహాయ కార్యదర్శి, చింతపల్లి లూర్థు మారయ్య, గ్రామ అధ్యక్షులు, పెరిక ధనమ్మ, కార్యదర్శి దొంతం జానయ్య, నాయకులు పెరికే సదానందం, అల్లి వెంకటయ్య కంభంపాటి మంగమ్మ, నర్సింగు, ధనమ్మ, రాములు, వెంకటేశం, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

*చిట్యాల రూరల్, మార్చి 07, ప్రభాతవార్త:*

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్యాల మండలంలోని వెలిమినేడు, వనిపాకల, తాళ్ళవెల్లెంల గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐడిసిఎస్ ఆధ్వర్యంలో గురువారం మహిళా సాధికారత బేటి బచావో బేటి పడావో కార్యక్రమాలపై మహిళలకు, బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వెలిమినేడు జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలకు వ్యాసరచన, ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. ఆడపిల్ల పుట్టుకను అడ్డుకోరాదని, వారిని ఎదగనిద్దామని, రక్షిద్దామని, చదవనిద్దామని అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని బాలికలపై వివక్షను, బాల్యవివాహాలను పూర్తిగా రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పారిజాత, హెచ్ఎం నర్సిరెడ్డి, శివకుమార్, అంగన్వాడీ టీచర్లు అండాలు, పద్మ, సునీత, ధనలక్ష్మి, మేడి జానకమ్మ, ధనలక్ష్మి, నాగమణి, ఆయా మేడి పార్వతమ్మ, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.






# ఐఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీగా సయ్యద్

*చిట్యాల, మార్చి 07, ప్రభాతవార్త:*



చిట్యాల పట్టణానికి చెందిన మహమ్మద్ సయ్యద్ ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నాగన్న నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంజీవరెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం , వనమాల రమేష్ నేత, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్‌టిసి యాజమాన్యంపై ఫిర్యాదు


*నార్కట్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో ప్రధాన రహదారి రోడ్డు విస్తరణ పనులలో భాగంగా బస్టాండ్ ప్రహరి గోడకు ఆనుకొని ఉన్న దసర గుడి గద్దెను గోడలను రోడ్డు విస్తరణ కొరకు కూల్చి వేసి అక్కడే నూతన ఆలయం నిర్మించి ఇస్తామని రోడ్డు విస్తరణ అధికారులు హామీ ఇచ్చారు కానీ మిగిలిన స్థలంలో ఉన్న గోడలను ఆర్‌టిసి యాజమాన్యం కూల్చివేసి అక్కడే వ్యాపర చేసుకోడానికి ఒక హోటల్ వారికి కిరాయికి ఇచ్చారు.దీనిపై గ్రామస్థులు ఆగ్రహానికి లోనై వెంటనే ఆర్‌టిసి యాజమాన్యం చేసిన తప్పును సరిదిద్దుకోవాలని లేనిచో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్థులు బుధవారం స్థానిక పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గతంలో మాజీ ఎమ్మెల్యే ఆ ప్రాంతంలో నూతన ఆలయాన్ని నిర్మించడానికి హామీ ఇచ్చారు కానీ అందుకు భిన్నంగా ఆర్‌టిసి వారు తీసుకున్న నిర్ణయాన్ని వారు తప్పుపట్టారు.

# ఉత్సవాలకు పాల్గొనాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

*నార్కట్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త*



మహాశివరాత్రి సందర్భంగా నేడు మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలోని శ్రీ పార్వతీ శంభులింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంను ఆలయ అర్చకులు యల్లాప్రగడ వెంకటేశ్వర శర్మ, ఆపధర్మ సర్పంచ్ నూకల శంకర్, నియోజకవర్గ యువనాయకులు కొరివి శివరాం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ బైరెడ్డి రాంగోపాల్ రెడ్డి, విద్యార్థి ఉద్యమ నాయకులు గద్దగూటి యాదగిరిలతో కలిసి ఆహ్వానించారు.

## నల్లగొండ వార్త

# 11 శతాబ్దంలో పేరూరు గ్రామంలో శివకేశవ అలయాల నిర్మాణం

### చెన్నకేశవ అలయ నిర్మాణానికి ధర్మబిక్షం ద్వారా కోటి రూపాయల వసూలు



హాలియా, ప్రభాతవార్త. మార్చి 7: అనుముల మండలంలో అహాల్యా నది ఒడ్డున ఉన్న పురాతకమైన గ్రామం పేరూరు . ఈగ్రామానికి 1500 ఏళ్ల చరిత్ర ఉంది. ఈగ్రామం తెలంగాణ రాష్ట్ర గత కాలపు చారిత్రక వైభవానికి, ప్రజల భక్త విశ్వాసాలకు, అధ్యాత్మిక చింతనకు సజీవ సాక్ష్యం. సుమారు వెయ్యి సంవత్సరాల క్రితమే 11 దశాబ్దంలో ఈగ్రామంలో కాకతీయ వంశ రాజులు శివకేశవ అలయాలను నిర్మించారు. స్వయంభూ సోమేశ్వరస్వామి అలయంలో మహాదేవుడు పరమశివుడు లింగా అకారంలో భక్తులకు దర్శనమిస్తూ నిత్య పూజలు అందుకొంటుండగా, చెన్నకేశవ స్వామి అలయంలో మాత్రం శ్రీమన్నారయణుడు అనంత పద్మనాభస్వామి అకారంలో భక్తులకు దర్శనమిస్తున్నాడు. గత వెయ్యి ఏళ్లుగా ఈగ్రామస్థులు శివకేశవులకు ఎంతో భక్తి శ్రద్దలతో పూజలు చేస్తున్నారు. ఓం నమో నారాయణాయ అంటూ వైష్ణవులు, హర హర మభాదేవా శంభో శంకరా అంటూ శైవులు తమ ఇష్టదైవాలను పూజిస్తున్నారు. కార్తీకమాసం, మహాశివరాత్రి వేల ఈగ్రామంలోని ప్రజలు ఓం నమశివాయ అంటూ శివపంచాక్షరి పటించడం విశేషం.

### చారిత్రక వైభవానికి అనావాళ్లు....

అనుముల మండలంలోని పేరూరు గ్రామం తెలంగాణ రాష్ట్ర గత చారిత్రక వైభవానికి ప్రజల్లోని భక్తి విశ్వాసాలకు అధ్యాత్మిక చింతనకు నిలువెత్తు నిదర్శనంతో పాటు ఈగ్రామంలో 11 శతాబ్దంలో శివకేశవ అలయాలు నిర్మించారు. అలయాల విశిష్గత గురించి అలనాటి రాజులు అలయంలో వేయించిన శిలాశాసనాలపై ఇప్పటికి స్పష్టంగా ఉండి అలయంలో రాతిపై చెక్కిన శిల్పాలు చెక్కు చెదరకుండా ఉన్నాయి. దేవాలయ ధర్మాదాయ శాఖలు అలయంలోని అలనాటి శిలలు, శాసనాలను భద్రపరిచారు.

### 2 కోట్లతో అలయాల అభివృద్ది

అనుముల మండలం పేరూరు గ్రామంలో 2 కోట్ల రూపాయలతో శివకేశవ అలయాలు అభివృద్ది జరుగుతుందని, సుమారు వెయ్యి సంవత్సరాల క్రితం నిర్మించిన చెన్నకేశవ అలయం పూర్తిగా శిథిలావస్థకు చేరగా, శ్రీ స్వయంభూ సోమేశ్వరస్వామి అలయ మండపం ఇరుకుగా ఉండి. కార్తీక మాసం, మహాశివరాత్రి పర్వదిన వేల భక్తులు పూజలు నిర్వహించేందుకు ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలోని ఈరెండు అలయాలను పునర్ నిర్మించాలని గ్రామస్థులు, అలయ కమిటీ పాలక వర్గం తీర్మానించడం జరిగింది. స్వయంభూ సోమేశ్వర స్వామిఅలయ మండపం, పునర్ నిర్మాణం కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కామన్ గుడ్ ఫండ్స్ నుంచి 10 లక్షల రూపాయలను విడుదల చేయగా చెన్నకేశవ అలయ పునర్ నిర్మాణం కోసం అలయ పునర్ నిర్మాణ కమిటీ ధర్మబిక్షం కార్యక్రమం చేపట్టి ఇప్పటికి సుమారు కోటి రూపాయల మేర భక్తుల నుంచి నిధులను సేకరించడం జరిగింది. 2 కోట్ల రరూపాయల వ్యయంతో అలయ పునర్ నిర్మాణ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి.

### స్వయంభూ ఆలయం

ఈ గ్రామంలోని శివాలయం స్వయంభూ ఆలయం ఇక్కడ నిత్య పూజలు అందుకుంటున్న శివలింగం స్వయంభూ పరమశివుడు సృష్టించి ఇచ్చింది కావడంతో ఈఅలయానికి స్వయంభూ అలయం అని పేరు వచ్చింది. ఈఅలయాన్ని కాకతీయ వంశ రాజైన సోమశేఖర్ రాజు నిర్మాణం చేయడంతో ఈఅలయానికి శ్రీ స్వయంభూ సోమేశ్వరస్వామి అలయంగా నామకరణం చేశారు. అహాల్య నది ఒడ్డున ఉన్న అలయం 1500 సంవత్సరాలైన నేటికి చెక్కు చెదరలేదు. కానీ భక్తుల రద్దీగా అనుగుణంగా అలయ మండపం లేకపోవడంతో అలయ కమిటీ విజ్ఞప్తి మేరకు అలయ నూతన మండప నిర్మాణం, అభివృద్ది కోసం ప్రభుత్వం నుంచి కామన్ గుడ్ ఫండ్ నుంచి 10 లక్షల రూపాయలను విడుదల చేయడం జరిగింది. ప్రభుత్వ నిధులతో పాటు గ్రామస్థులు, దాతల సహాకారంతో అలయ మండల నిర్మాణ పనులు చురుకుగా జరిగాయి.

### 2 కోట్ల రూపాయలతో చెన్నకేశవ ఆలయం పునర్ నిర్మాణం



కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన చెన్నకేశవ అలయంలో సక్రమంగా



దూపదీప నైవేద్యాలు సమర్పించకోపవడంతో అగ్రహాం చెందిన చెన్నకేశవ స్వామి అలయ శిఖరాన్ని తన్నుకొని మాచర్లకు వెల్లిపోయాడన్నది ప్రజల్లో విశ్వాసం. దీంతో అలయం శిథిలావస్థకు చేరింది. ఇటీవల గ్రామంలో చదువుకున్న వారు వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న వారు గ్రామస్థులు సమావశమై బడి, గుడి గ్రామానికి రెండు కళ్లు అని బడితో పాటు గుడి బాగుంటేనే గ్రామం బాగుంటుందని భావించిన గ్రామస్థులు చెన్నకేశవ అలయ పునర్ నిర్మాణం కోసం ధర్మబిక్ష చేపట్టారు. అడిగిందే తడువుగా సొంతూరుతో పాటు చుట్టు పక్కల గ్రామస్థులు లక్షలాది రూపాయలను విరాళంగా అందజేయడంతో సుమారు రెండు కోట్ల రూపాయలతో చెన్నకేశవ స్వామి అలయం పునర్ నిర్మాణ పనులు జరిగాయి. యాదాద్రి లక్ష్మి నర్సింహాస్వామి అలయ సిద్దాంతితో ఇక్కడ కూడా అలయ పునర్ నిర్మాణ పనులు చేపట్టినారు.

### ఆలయ అభివృద్దికి ప్రభుత్వం మరిన్ని నిధులు ఇవ్వాలి, రిక్కల కొండారెడ్డి, స్వయంభూ సోమేశ్వర స్వామి ఆలయ చైర్మన్



పేరూరు శివాలయం ఎంతో పురాతనమైనది. ఇది స్వయంభూ అలయం ఇక్కడ పరమశివుడు స్వయంగా లింగాకారంలో వెలిశాడు. 11 శతాబ్దాంలో నిర్మించిన ఈఅలయాన్ని అన్ని విధాలుగా అభివద్ది పర్చాల్సిన అవసరం ఉంది. అందుకు ప్రభుత్వం నుండి అవసరమైన నిధులను సీడీఎఫ్ నుండి విడుదల చేస్తే అలయాన్ని మరింతగా అభివృద్ది చేసుకునే అవకాశం ఉంది. అదే విధంగా హాలియా నుంచి పేరూరు వరకు డబుల్ రోడ్డు సౌకర్యం కల్పించాలి.

### ఎంతో అనందంగా ఉంది, అర్కపల్లి అంజనేయులు, చెన్నకేశవ స్వామి ఆలయం చైర్మన్



మా గ్రామంలో శివకేశవ అలయాలకు నిలయం బడి, గుడి బాగుంటూ ఊరు బాగుంటదన్నది మా గ్రామస్థుల విశ్వాసం. అందుకే గత 100 ఏళ్లుగా శిథిలావస్థకు చేరిన చెన్నకేశవ అలయాన్ని మరలా పునర్ నిర్మాణం చేసేందుకు సంకల్పించడం జరిగింది. దేవుడు కార్యం కావడంతో భక్తులు అంతా స్పందించి సహాకరించారు.

# లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి

### ఎమ్మెల్యే బాలు నాయక్



చింతపల్లి, 7మార్చి, ప్రభాతవార్త: చింతపల్లి మండలానికి చెందిన 53 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను గురువారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలను విడతలవారిగా అన్నింటినీ త్వరలో పూర్తి చేస్తారని తెలిపారు. మహాలక్ష్మి ఉచిత బస్ ప్రారంభమైనదని, గృహలక్ష్మి 200 యూనిట్ల వరకు కరెంటు ఫ్రీగా అందిస్తున్నారని, త్వరలో 500రూపాయలకు గ్యాస్, ఇందిరమ్మ గృహాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకులనాగభూషణం, సింగిల్‌విండో డైరెక్టర్ లింగంపల్లి వెంకటయ్య, మాజి సర్పంచులు ముచ్చర్ల యాదగిరి, కాయితి జితేందర్‌రెడ్డి, నరసర్లపల్లి ఎంపిటిసి చెట్టిపల్లి రాములు కిష్టమ్మ, చింతపల్లి ఎంపిటిసి1 నల్లవెల్లి సదానందం, కాసారపు శ్రీనివాస్, పల్ల వెంకటయ్య, నసర్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి రాజు యాదవ్, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిద గ్రామాల లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట మండలంలో సిసి రోడ్లను ప్రారంభించిన ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య



రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలంలోని పుట్టగూడెం, నరసాపురం, రాజాపేట గ్రామాలలో సిసి రోడ్లను ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. గురువారం సిసి రోడ్ల ప్రారంభించిన అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తాను ముందుంటానని, ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలని మిగతా సమయంలో కేవలం అభివృద్ధిపైనే దృష్టి సారిస్తానని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు డప్పు చప్పులతో స్వాగతం పలికి బీర్ల ఐలయ్యను ఘనంగా సన్మానించారు. రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐదేని నవీన్ కుమార్, నమిల అధ్యక్షులు బత్తిని సుధాకర్, రాంజీ నాయక్, విఠల్ నాయక్, రైతు సమన్వయ సమితి మండల శాఖ అధ్యక్షులు గౌటి లక్ష్మణ్, నమిల కేదారి, మేడిశెట్టి సురేందర్, జడ్పిటిసి చామకూర గోపాల్, బొద్దుల నగేష్, నాగిర్తి రాజిరెడ్డి, గోలనకొండ బిక్షపతి, రాజాపేట మండల యువజన విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నింజా నరేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# శివుడి పూజకు వేళాయె....!

**విద్యుద్దీపాలంకరణతో ముస్తాబైన శైవక్షేత్రాలు**
**జాగరణకు ఏర్పాట్లు సిద్ధం చేసిన ఆలయ కమిటీ సభ్యులు**
**నేడే మహాశివరాత్రి పర్వదినం**

**చిట్యాల రూరల్,మార్చి 7, ప్రభాతవార్త:** ముక్కంటి పరమశివుడు జ్యోతిర్లింగంగా ఆవిర్భవించిన పరమ పవిత్ర పర్వదినమే మహాశివరాత్రి, లయకారుడైన శివుడు ఆద్యంతాలు లేని తేజోలింగ రూపంలో ఉద్భవించాడు. లింగోద్భవం జరిగిన ఈ పవిత్రమైన రోజే మాఘ బహుళ చతుర్ధశి. లింగోద్భవ పుణ్యకాలంలో భక్త కోటి శివరాత్రి పర్వదినం జరుపుకొంటారు. అర్చకులు శివుడికి పంచామృతాలతో అభిషేకాలు,పూలు, దళాలతో అర్చనచేస్తారు. ఆది దంపతులు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహిస్తారు. శుక్రవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శివరాత్రి పూజలకు భక్తులు సిద్ధమయ్యారు. ఆలయ కమిటి సభ్యులు ఇప్పటికే ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి అందగా ముస్తాబు చేశారు.

### శివరాత్రి జాగరణ విశిష్టత...

క్షీరసాగర మథనంలో వెలువడిన విషాన్ని శివుడు తన కంఠంలో దాచుకున్నాడు. అది జీర్ణం కావడానికి 14 జాములు పట్టింది. అంతసేపు శివుడు నిద్రించలేదు. ఆయనతో పాటు ప్రమద గణాలన్నీ నిద్రించకుండా జాగరణ చేశాయి. ఆ విధంగా మహాశివరాత్రి నాడు రాత్రంతా జాగరణ చేసి భక్తులు తమ శివభక్తిని చాటుకుంటారు.

శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు మహాశివరాత్రి పర్వదినాన ఉపవాసం, జాగరణ చేయడం వల్ల పరమేశ్వరుడు ప్రసన్నం అవుతాడని భక్తులు నమ్ముతారు. అందుకే శివరాత్రి రోజు నిష్టతో ముక్కంటిని ఆరాధిస్తారు. ఓం నమ:శివాయ అని స్మరించుకుంటూ పగలంతా ఉపవాస దీక్షలో సాయంత్రం దైవ చింతలో మునిగిపోతారు. అయితే శివానుగ్రహం కోసం చేసే ఈదీక్ష సమయంలో చాలా నిష్టంగా ఉండటంతో పాటు కొన్ని నియమాలను పాటించాలి. అప్పుడే కోరిన కోర్కెలు నెరవేరుతాయి. తెలిసి తెలియక చేసే కొన్ని తప్పుల కారణంగా ఉపవాసం ఉన్న ఫలం కూడా దక్కదు. అందుకే శివపూజ సమయంలో చాలా






జాగ్రత్తగా ఉండాలి. మరి ఆసమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు నియమాలపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం

### అభిషేక సమయంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి

శివుడు అభిషేకప్రియుడు అందుకే శివరాత్రి రోజున చాలా మంది లింగాభిషేకం చేస్తుంటారు. కొంతమంది నేరుగా పాల ప్యాకెట్లతోనే శివలింగాన్ని అభిషేకిస్తుంటారు. కానీ అలా చేయవద్దని పురోహితులు, పండితులు చెబుతున్నారు. అలాగే రాగి కలశాన్ని కూడా ఉపయోగించకూడదు. స్టీల్‌గిన్నె లేదా మట్టి పాత్రలలో పాలను తీసుకొని అభిషేకం చేస్తే పుణ్యఫలం దక్కుతుందని చెబుతుంటారు. అలాగే పూజా సమయంలో శివలింగంపైపాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కెర వంటి పంచామృతాలతో అభిషేకం చేసిన తర్వాత నీళ్ళతో అభిషేకం తప్పనిసరిగా చేయాలి. అప్పుడే సంపూర్ణ అభిషేకం ఫలితం దక్కుతుంది. అయితే అభిషేకాలను శంఖాన్ని మాత్రం వినియోగించకూడదు.

### ఉపవాసం సమయంలో ఈనియమాలు తప్పనిసరి....

శివరాత్రి పర్వదినం రోజు ఉపవాసం ఉండే భక్తులు చాలా నిష్టతో ఉండాలి.రాత్రి నక్షత్ర దర్శనం తర్వాతే ఉపవాసం వదలాలి.ఉపవాసం అంటే మంచినీళ్ళు కూడా ముట్టకుండా ఉండాలనే నియమమేమీలేదు.ఉపవాసం మధ్యలోపాలు, పండ్లు కూడా తీసుకొనవచ్చు. ఉపవాసం విడిచిన తర్వాత కూడా సాత్విక్ ఆహారమే తీసుకోవాలి.మాంసం, మధ్యం తీసుకోకూడదు. ఉపవాసం సమయంలో మనసు ప్రశాంతంగా ఉండాలి. ఎవరితోనూ గొడవలను దిగకూడదు.వాదాలకు పోవద్దు. దుర్భాషలాడకూడదు. ఓం నమ:శివాయ అనే మంత్రాన్ని మనసులో జపిస్తూ ఉండాలి. దానధర్మాలు చేయడం వల్ల కూడా మంచి ఫలితాలు దక్కుతాయి.



## ప్రజల నుంచి ఎలాంటి ఫీజు లేకుండా ఎల్ఆర్ఎస్ ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేయాలి


**ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా చేయాలి**
**బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్**

**దేవరకొండ, మార్చి 7,ప్రభాతవార్త:** ప్రజల నుంచి ఎలాంటి ఫీజు లేకుండా ఎల్ఆర్ఎస్ ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేయాలని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీశాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు. గురువారం దేవరకొండ పట్టణంలో ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్‌డివోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేస్తామని చెప్పి, తీరా అధికారంలోకి రాగానే మాట మార్చిన కాంగ్రెస్ పార్టీ నేతలు అని ఆయన అన్నారు. ఎల్ఆర్ఎస్ పేరిట 25లక్షల మంది దరఖాస్తుదారుల నుంచి రూ. 20వేల కోట్ల వరకు వారి రక్తమాంసాలను పీల్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ఆర్ఎస్‌ను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉచితంగా అమలు చేస్తామంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజలను పీడిస్తున్నారని మండిపడ్డారు. అప్పుడు ఎల్ఆర్ఎస్ వద్దు అంటూ మాట్లాడిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఎందుకు మౌనం వహించారో ప్రజలకు చెప్పాలని డిమాండ్



చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్ కార్యక్రమంలో ఎలాంటి ఫీజులు వసూలు చేయబోమని ప్రకటించాలని, లేకుంటే భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంఓ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెలుగురి వల్లపురెడ్డి, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్కమల్ల బాలయ్య, తోటకురి పరమేష్, రమావత్ మోహన్‌కృష్ణ, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, జర్పుల లోక్య నాయక్, ఎర్ర యాదగిరి, రమావత్ తులసిరాం, జయప్రకాష్ నారాయణ, ఇలియాస్, నల్లగసు సత్యనారాయణ, వాడిత్య బాలు, బాబా, గుదేటి సత్యం, వెంకటయ్య, చారి, శంకర్ నాయక్, శ్రీను, తదితరులు ఉన్నారు.

## సూర్యాపేట వార్త



## భువనగిరి కోట రూపురేఖలు మారుతాయి

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**





**వలిగొండ, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం స్వదేశీ దర్శన్ 2.0 కార్యక్రమం కింద భువనగిరి కోట మొదటి దశ అభివృద్ధి పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భువనగిరి కోట అభివృద్ధి పనులకు సంబంధించి దశాబ్దపు కల నెరవేరుతున్నదని, భువనగిరి కోట అభివృద్ధికి స్వదేశీ దర్శన్ 2.0 కింద కేంద్ర ప్రభుత్వం 118 కోట్లు కేటాయిస్తూ మొదటి దశ పనులకు గాను 69 కోట్లు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వీటిలో రోప్‌వే, రోడ్లు, పార్కింగ్ వసతులు, ప్రారంభ ద్వారం, పర్యాటకులకు వసతులు, హరితవనాలు, విశ్రాంతి భవనాలు, సౌండ్ లైటింగ్, సాంకేతిక అభివృద్ధి తదితర పనులు ఉన్నాయని తెలిపారు. భువనగిరి పట్టణం హైదరాబాద్‌కు దగ్గరగా ఉన్నందున అభివృద్ధి పనులు ఎక్కువ చేయాల్సి ఉంటుందని తెలిపారు. భువనగిరికి బస్వాపూర్ 6 కిలోమీటర్ల దూరంలోనే ఉందని, అది కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని, అలాగే పోచంపల్లి ప్రపంచ హెరిటేజ్ విలేజ్ గుర్తించబడిందని, దీనికి కూడా సాధ్యమైనంత ఎక్కువ అభివృద్ధి పరచి పర్యాటకులను ఆకర్షించడం జరుగుతుందని తెలిపారు. బీబీనగర్ మండలంలోని మహదేవ్ పూర్ దేవాలయం కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకం కింద చేపట్టి అభివృద్ధి చేయాల్సి ఉందని, సంబంధిత మంత్రిత్వశాఖతో మాట్లాడడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ.. స్వదేశీ దర్శన్ 2.0 పథకం క్రింద దేశంలో 53 పనులకు ఈరోజు వర్చువల్ విధానంలో ప్రధానమంత్రి ప్రారంబించారని, ఇందులో భువనగిరి కోట అభివృద్ధి పనులు కూడా ఉన్నాయని అన్నారు. అందులో భాగంగా భువనగిరి కోట మొదటి దశ అభివృద్ధి పనులను, ఏమేమి వసతులు కల్పించబడతాయో పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూపించడం జరిగిందని, అలాగే జిల్లాలో యాదగిరిగుట్ట, కొలనుపాక, పోచంపల్లి తదితర పర్యాటక కేంద్రాలు అభివృద్ధి చెందుతూ దేశంలోనే ప్రముఖ పర్యాటక ప్రాంతాలుగా గుర్తింపు పొందుతాయని, యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జడ్పిటిసి బీరు మల్లయ్య, అనూరాధ, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరధ, కేంద్ర ప్రభుత్వ టూరిజం అసిస్టెంట్ డైరెక్టర్లు మౌతోశ్ నాస్కర్, రాష్ట్ర టూరిజం జనరల్ మేనేజర్ ఎం.ఉపేందర్ రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజరు నేత్ర, జిల్లా టూరిజం అధికారి ధనంజనేయులు, జిల్లా అధికారులు, హెరిటేజ్ సిబ్బంది కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, అంజయ్య, పర్యాటకులు,యువత తదితరులు పాల్గొన్నారు.



# సర్వే వివరాలు యాప్‌లో నమోదు చేయాలి

## -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత

మిర్యాలగూడ, మార్చి 7 ప్రభాతవార్త

అంగన్‌వాడీ టీచర్లు తమ కేంద్రాల పరిధిలోని వార్షిక కుటుంబ సర్వే వివరాలను ఎన్‌హెచ్‌టిఎస్ యాప్లో మాత్రమే నమోదు చేయాలని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత కోరారు. గురువారం మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ అంగన్‌వాడీ టీచర్ల సమావేశంలో అమె పాల్గొని మాట్లాడుతూ గతంలో రిజిస్టర్ రికార్డులలో సర్వే నిర్వహించిన సిబ్బంది ప్రభుత్వం కొత్తగా రూపొందించిన యాప్లో సర్వే డేటా పొందుపర్చాలని అదేశించారన్నారు. డిస్ట్రిక్ట్ కో-అర్డినేటర్ సతీష్ యాప్ నిర్వహణ గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగియుండాలన్నారు. అదే విధంగా చిన్నారుల గ్రోత్ మానిటరింగ్‌లో భాగంగా పిల్లల బరువు, ఎత్తు నమోదు లోపపోషణ, తీవ్రలోప పోషణ పిల్లల గుర్తింపుపై అవగాహన కల్పించి డిజిటల్



వెయింగ్‌పరికరాలను అందజేశారు. సంసిద్ధ యాప్ పిల్లల అభ్యసన పర్యవేక్షణ నమోదుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రేవతి, మాధవి, నజీమాబేగం, పద్మ, రాధిక, లీలకుమారితో పాటు కవిత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాలాభివృద్ధి: బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సైదులు

మిర్యాలగూడ, మార్చి 7 ప్రభాతవార్త

కాంగ్రెస్ అధికారంలోకి రావడంతోనే గ్రామాలాభివృద్ధి జరుగుతుందని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) సహకారంతో ఎన్అర్ఈజిఎస్ 5లక్షల నిధులతో మంజూరు చేసిన సిసి రోడ్డు నిర్మాణ పనులను మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్యయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం సైదులు మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధికి కాంగ్రెస్ సరిపడా నిధులు విడుదల చేస్తుందని, అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తండా అధ్యక్షులు బాదావత్ ప్రతాప్‌నాయక్. సిరిశాల సాలయ్య, నాయకులు సైదులుయాదవ్, అంజయ్య, వీరేపల్లి రామకృష్ణ, జంగిలి లింగయ్య, బడేటి నాగరాజు, చింటూ, జెట్టి వెంకటయ్య, దస్తగిరి, లక్ష్మయ్య, రామనర్సయ్య,



చెన్నబోయిన సైదులు, సంజయ్‌కుమార్, వినోద్‌కుమార్, నాగరాజు, జంగిలి గోపి, కిరణ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీలు విద్యావంతులైతే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది

## -పాఠశాల కరస్పాండెంట్ అమరేందర్‌రెడ్డి

మిర్యాలగూడ, మార్చి 7 ప్రభాతవార్త

స్త్రీలు విద్యావంతులైతే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు తన పిల్లలకు మంచి భవిష్యత్‌ను అందిస్తారని పాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక అధిత్య పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాలలో ఏడాది పాటు తమ విధులను సక్రమంగా నిర్వర్తించి తమ పనులకు న్యాయం చేకూరస్తున్న బోధన మహిళా సిబ్బందిలో మొదటి ఉత్తమ మహిళాగా జంగా విజయలక్ష్మి, ద్వితీయ ఉత్తమ మహిళాగా ఎం.లక్ష్మి, మూడవ ఉత్తమ మహిళాగా మౌనికలను గుర్తించి వారిని సన్మానించి బహుమతులను అందజేశారు. అనంతరం అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల పాత్ర అత్యంత కీలమైందని, మహిళల మేదోపరమైన భాగస్వామ్యం లేనిదే ఈ దేశం ఏ జాతి ముందడుగు వేయలేదని, సృష్టికి మూలం స్త్రీ అని, స్త్రీ లేకపోతే సృష్టి



లేదని, మహిళా మణులకు రక్షణ కరువైందని, ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రికి ముస్తాబైన నేరేడుచర్ల శివాలయం

నేరేడుచర్లటౌన్ మార్చి 7 ప్రభాతవార్త

ఈనెల 8న మహా శివరాత్రి సందర్భంగా అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయాన్ని ముస్తాబు చేశారు. శివరాత్రి సందర్భంగా ఉదయం 5గం.లకు ప్రత్యేక అభిషేకాలు, 8గంలకు బిందె తీర్థం, గణపతి పూజాపుణ్యాహ వాచకం, మండపారాధన, 11 గం.లకు రుద్రాభిషేకం, బసవ ముద్ద, సాయంత్రం 7గం.లకు భక్తి పాటల ఆర్కెస్ట్రా,రాత్రి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడానికి ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు పర్యవేక్షిస్తున్నారు.



# మొడికత్తి లింగన్న ఎంపిక పట్ల పలువురు హర్షం

మిర్యాలగూడ, మార్చి 7 ప్రభాతవార్త

తెలంగాణ మాదగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షునిగా ఎంపికైన మొండికత్తి లింగన్నను పలువురు అభినందించారు. ఈనెల 5న హైద్రాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన ను ఏకగ్రీవంగా ఎంపిక చేసి సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మర్మల మల్లేష్ చేతులమీదుగా నియామక పత్రాలు అందుకున్నట్లు అయన తెలిపారు. అనంతరం అయన



మాట్లాడుతూ దండోరా హక్కుల సాధన కొరకు అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.




# నీటి ఎద్దడి నివారణకు నీటి ట్యాంకర్లు

## మున్సిపల్ తిరునగరు భార్గవ్

మిర్యాలగూడ, మార్చి 7 ప్రభాతవార్త


మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో నీటి కొరత తీర్చేందుకు అవసరం ఉన్న చోట్లకు ట్యాం కర్లతో నీటి సరఫరా చేయ ంనున్నట్లు మిర్యాలగూడ ముని ్సపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. నీటి ఎద్దడి నివారణకు గురువారం మున్సిపల్ పాలకవర్గ అత్యవసర సమావే ాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవికాలం పూర్తయ్యే వరకు అవాస కాలనీల్లో



తాగునీటి ఇబ్బంది లేకుండా ట్రాక్టర్ ట్యాంకర్ల సాయంతో నీటి సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మిభార్గవ్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి, జావిద్, ఉదయ్‌భాస్కర్‌గౌడ్, అమృతం దుర్గాసత్యం, జయలక్ష్మి, సాదేఖాబేగం తదితరులు పాల్గొన్నారు.

# మాధవరెడ్డి సేవలు చిరస్మరణీయం: టిడిపి

మిర్యాలగూడ, మార్చి 7 ప్రభాతవార్త



స్వర్గీయ మాజీ హోంమంత్రి మాధవరెడ్డి సేవలు చిరస్మరణీయమని పట్టణ టిడిపి కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. గురువారం మాధవరెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఏరియా అసుపత్రి, రైతుబజార్‌లో శ్రీనివాస్ అధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశామన్నారు. మాధవరెడ్డి ఉమ్మడి జిల్లాకు ఎంతో అభివృద్ధి చేశారని, అయన సేవలు మరవలేనివన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రమైనార్టీ ఉపాధ్యక్షులు నసిరోద్దీన్‌బాబా, రాష్ట్ర దళితఅధికార ప్రతినిధి నూకపంగు కాశయ్య, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు మచ్చా సైదులు, పార్లమెంట్ బిసిసెల్ అధ్యక్షులు చవల వెంకటేశ్వర్లు, రావిరాల నాగేందర్, గందం శ్రీనివాస్, సత్యనారాయణ, అనుముల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు

## మిర్యాలగూడ వాసి అలీఖాన్‌కు అహ్వానం

మిర్యాలగూడ, మార్చి 7 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణానికి చెందిన నటులు, నిర్మాత, ప్రముఖ సామాజికవేత్త మూసా అలీఖాన్‌కు అరుదైన గౌరవం దక్కనుంది. అం తర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 10న డాక్టర్ అండర్ రంజిత్ అధ్వర్యంలో నిర్వహి స్తున్న అర్‌కే కళా సాంస్కృతిక ఫౌం డేషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న అవార్డుల వేడుకలలో అయనను ఘనంగా సన్మానిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహిత అలీఖాన్ మాట్లాడుతూ ఈ వేడుకల్లో 111 మహిళా న్యాయమూర్తులతో



పాటు, వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పలువురు ప్రముఖులతో పాటు తనకు ఈ అరుదైన గౌరవం దక్కడం అభినందనీయన్నారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు అయనను అభినందించారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి

మోతె,7మార్చి,(ప్రభాతవార్త):

అన్నారీగూడెం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఉన్నం సత్యనారాయణరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని సిరికొండ,మామిళ్లగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 60మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామానరగి పంపిణి చేశారు.అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ మండల స్థాయిలో పదవతరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. గత 5 సంవత్సరాలుగా మోతె మండలంతోపాటు ఇతర మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చారిటబుల్ ట్రస్ట్ తరుపున అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ చేయూత



నందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో వినోద్,మోహన్‌రావు,నాగేశ్వర్‌రావు, ప్రధానోపాధ్యాయులు రామనర్సయ్య,లింగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




## తిరునాళ్ల జాతర నిర్వహణ పట్ల అన్ని శాఖల అధికారులు శ్రద్ధ చూపాలి

**- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు**

మేళ్లచెరువు మార్చి 7 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయప్రాంగణంలో గురువారం జరిగిన జాతర ఏర్పాట్ల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ఎస్.వెంకటరావు మాట్లాడుతూ మహా శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవ తిరునాళ్ల నిర్వహణ పట్ల అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, బాధ్యతగా వ్యవహరించి భక్తులకు అసౌకర్యాలు జరగకుండా చూడాలన్నారు. మహా సిమెంట్ వారు ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి కేంద్రాన్ని, వైద్యశాఖ వారు ఏర్పాటు చేసినఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. క్యూ లైన్లు, ఉమ్మడి రాష్ట్ర స్థాయి ఎద్దుల పందెమాల, ఆటలపోటీల ఏర్పాట్లను, తొమి ్మది లైటింగ్ ప్రభల ఏర్పాట్లను,దుకాణముల ఏర్పాట్లను, పార్కింగ్ స్థలాల ఏర్పాట్లను, అన్నప్రసాద వితరణ ఏరా ్పట్లను పరిశీలించారు. ఈ కార్య క్రమలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, ఆర్డీవో వి.శ్రీనివాసులు, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సిఐ రజితారెడ్డి, ఎస్ఐ పరమేష్, తహసీల్దార్ పోలేని జ్యోతి, ఎంపిడివో అజ్జర్అలీ, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డితోపాటు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వేదపండితులు, ధర్మకర్తలు, జాతర కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# కరువు కోరలనుండి ప్రజలను కాపాడాలి

### సాగర్ ఎడమకాలువ ద్వారా నీటిని విడుదల చేయాలి

పెన్‌పహాడ్,7మార్చి,(ప్రభాతవార్త):


మండల పరిధిలోని గ్రామాల ప్రజలను కరువు కోరలనుండి కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు.వేసంగిలో సాగర్ ప్రాజెక్టు నీటిపై ఆశతో నారు పోసిన రైతులకు నీరు లేక చేతికి వచ్చిన పంట కళ్లముందు ఎండిపోయి రైతు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు నీరు లేక పంటలు ఎండిపోతుంటే మరోపక్క త్రాగు నీరు లేక ప్రజల గొంతెండిపోతుందన్నారు.గ్రామాలలో ఉన్న ప్రత్యేక అధికారులు నీటి సమస్యతో బాధపడుతున్న గ్రామాలను గుర్తించి వెంటనే ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని నెమ్మాది కోరారు.అలాగే నీటి సరఫరా కొరకు కలెక్టర్ ద్వారా స్పెషల్ గ్రాంటు కింద ప్రతి గ్రామ పంచాయతీకి 25లక్షలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఎండిపోయిన



ప్రతి ఒకరానికి రూ.30వేలు ఇవ్వాలని,గ్రామాలను యూనిట్‌గా తీసుకొని కరువుగా గుర్తించాలని కోరారు.అనంతరం సీనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చిన్నపంగ నర్సయ్య,వీరబోయిన రవి,ధనియాకుల శ్రీకాంత్,బొమ్మిరెడ్డి గోపిరెడ్డి,కొండమీది రాములు,నెమ్మాది లక్ష్మీ,వెంకన్న,నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రతిభ కనబరిచిన సైదులు

పెన్‌పహాడ్,7మార్చి,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన ఎసురాజు సైదులు ప్రభుత్వ ఉద్యోగం సాధించడంలో ప్రతిభ కనబరిచాడు. ఇటీవల విడుదలైన గురుకుల ఫలితాలలో పిజిటీ, టీజీటీ రెండు ఉద్యోగాలకు ఎంపిక అయి పలువురికి ఆదర్శ ప్రాయంగా నిలిచాడు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి ,సూర్యాపేటలో ఇంటర్ ,డిగ్రీ ,ఉ స్మానియా యూని వర్సిటీలో పిజి చేశారు. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్‌లో మంచి ర్యాంకుతో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ అందుకొని ప్రస్తుతం ఓయూలో పిహెచ్‌డి చేస్తున్నారు. రెండు ఉద్యోగాలు సాధించిన యువకుడు సైదులును గ్రామ యువకులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

## ధరణి సేవా కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్,7మార్చి,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక ధరణి సేవా కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ధరణి సేవా కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.రైతులు తమకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందని ,భూసమస్యలు ఉన్నవారు ధరణి సేవా కేంద్రానికి వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్ నాయక్,ఆర్ఐ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జరుగనున్న శివపార్వతుల కళ్యాణం

నూతనకల్,7మార్చి,(ప్రభాతవార్త):

మహాశివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ పార్వతి సమేత శంభులింగేశ్వర స్వామి ఆలయంలో నేడు శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరుగనున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి ,అర్చకులు శ్రీరామ శర్మ తెలిపారు.గురువారం కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని మామిడి తోరనాలు కట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గణపతి పూజ,అఖండ దీపారాధన ,మండపార్చన,గణపతి, రుద్రమాల పూజలను నిర్వహించారు. నేడు ప్రత్యేక రుద్రాభిషేకం,అర్చనలు,బలిహరణ,ఎదుర్కోలు,స్వామివారి కళ్యాణం నిర్వహించబడతాయని తెలిపారు.శ్రీ రామ కళ్యాణానికి సంబందించిన శ్రీ సీతారాముల లక్ష్మణ ఆంజనేయ ఉత్సవ మూర్తులను పంచలోహాలతో చేయించినట్లు తెలిపారు. ఉత్సవ మూర్తుల ఏర్పాటుకు,ఆలయ రంగులు,మకరతోరణాలకు దాతలుగా ముందుకు వచ్చి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి,ఎంపిటిసి పన్నాల రమా మల్లారెడ్డి, సురకంటి చంద్రారెడ్డి, మద్దెల రామ్మూర్తి,బత్తిని లక్ష్మయ్య,యాస శ్రీనివాసరెడ్డి,భీమిడి నారాయణరెడ్డి,యాస ముత్తారెడ్డి,భూపతి వెంకన్న, ఉప్పుల రాజలింగం,ఆలయ అర్చకులు దరిపెల్లి వరలక్ష్మి, శ్వేత,సాయితేజ శర్మ,గ్రామ భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

నూతనకల్,7మార్చి,(ప్రభాతవార్త):

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని చిల్పకుంట్ల తాళ్ల సింగారం,యడవల్లితోపాటు పలు ప్రాథమిక పాఠశాలల్లో గురువారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. .వారి వేషధారణలు చూపరులను ఆకటు ్టకున్నారు. చిల్పకుంట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాజీ సింగిల్ విండో చైర్మన్ బానాల సత్యనారాయణ రెడ్డి తమ సొంత ఖర్చులతో బహుమతులను అందజేయడాన్ని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఎండి ఆజిమోద్దిన్ రేపాకలి ఐలయ్య, జలగంక్రాంతిప్రభ,శ్రావణి, భిక్షమయ్య,ఎం రామాచారి,సైదులు,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు, పాల్గొన్నారు.



## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

మోతె,7మార్చి,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని గోల్ తండా గ్రామంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే పద్మావతి నిధులనుండి మంజూరైన సిసి రోడ్లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తుందని, గ్రామాలలో సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే పద్మావతిల సహకారంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన స్వపరిపాలన దినోత్సవం

పెన్‌పహాడ్,7మార్చి,(ప్రభాతవార్త):

మండలంలోని లింగాల ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం పలువురిని ఆలరించింది.ఒక్కరోజు పాలనలో భాగంగా విద్యార్థుల వేషధారణలు చూపరులను కనువిందు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు డిఈవోగా మామిడి హయతి,ఎంఈవోగా మామిడి భవ్యశ్రీ,హెచ్ఎంగా ఓర్సాల నాగేంద్ర చారి,ఉపాధ్యాయులుగా చలిగంటి యామినికె,మామిడి జాగృతి, పావనగంటి వైష్ణవి,మిడిసినమెట్ల దుర్గాభవాని, రణపంగ శాన్విత బాలశ్రీ, ఉయ్యాల అమూల్య,రణపంగ యోగేశ్వర్, మామిడి లోకేష్,రణపంగ సుశాంత్,రణపంగ సాత్విక్,మామిడి రేవంత్,లొడంగి హోమిత,ఆఫీస్ సబార్డినేటర్లుగా రణపంగ శ్యామ్,రణపంగ కార్తీక్‌లు వ్యవహరించారు.అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రాములు,ఉపాధ్యాయులు సుదర్శన్, గోవిందు, శ్రీనివాస్‌రెడ్డి,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# అనాజిపురంలో న్యాయ విజ్ఞాన సదస్సు

*గుండాల ప్రభాతవార్త:*

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, అనాజిపురం గ్రామ పంచాయతీ సంయుక్త నిర్వహణలో అంతర్జాతీయ మహిళా దినత్సోవం సందర్భంగా మహిళలకు గల చట్ట హక్కుల సాధికారతపై న్యాయ విజ్ఞాన సదస్సును అనాజిపురం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కే.మారుతి దేవి, అదనపు జూనియర్ సివిల్ జడ్జీ జి.కవిత, జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ కార్యదర్శి, అదనపు సీనియర్ సివిల్ జడ్జీ కే.దశరథ రామయ్య, భువనగిరి న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, ఎంపీటీసీ గునుగుంట్ల కల్పన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎ.హేమలత మల్లేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వాతి, పారా లీగల్ వాలంటీర్ బి.రాంబాయిలు మాట్లాడుతూ.. అన్నింటిలో ధైర్యంగా జీవనం సాగించాలని తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు మహిళా



మూర్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. మహిళా మూర్తులను సన్మానించారు.

# యాద్రాద్రి భువనగిరి వార్త

## బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడుగా రావుల మల్లేశం

*గుండాల ప్రభాతవార్త:*



బీజేపీ మండల పార్టీ అధ్యక్షులుగా పెద్ద పడిశాల మాజీ సర్పంచ్ రావుల మల్లేశంను నియమిస్తూ జిల్లా పార్టీ అధ్యక్షులు పాశం భాస్కర్ నియామక ఉత్తర్వులు అందజేశారు. గురువారం ఆయన రావుల మల్లేశంకు నియామక ఉత్తర్వులు అందజేసి అభినందనలు తెలియజేశారు. రావుల మల్లేశం అంకితభావంతో నిబద్ధత కలిగిన బీజేపీ కార్యకర్తగా అంచేలంచేలుగా ఎదుగుతూ మండలంలోని పెద్ద పడిశాల గ్రామంలో సర్పంచ్ స్థాయికి ఎదిగారు. ఎవరు ఎన్ని ప్రలోభాలు, ఒత్తిళ్లకు గురిచేసిన మొక్కవోని ధైర్యంతో మండల, జిల్లా నాయకులు ఆశీస్సులతో తన పరిపాలన వ్యవస్థను దిగ్విజంగా పూర్తి చేయడంతో పాటుగా ఆదర్శ గ్రామంగా తన గ్రామాన్ని తీర్చిదిద్ది అధికారులచే శభాష్ అనిపించుకున్నారు. బండి సంజయ్ గుండాల మండల పాదయాత్రలో భాగంగా యాదాద్రి జిల్లా నుంచి జనగామ జిల్లాకు చేరుకున్న సందర్భంలో బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తల మధ్య జరిగిన ఘర్షణ వాతావరణంలో తీవ్రంగా గాయపడ్డ జై భారత్ మాతాకీ జై అంటూ ఆందోళన కార్యక్రమంలో నిరసన వ్యక్తం చేసి రాష్ట్ర నాయకత్వంతో రావుల మల్లేశం శభాష్ అనిపించుకున్నారు. నిజాయితీగా నిబద్ధత కలిగిన సామాన్య కార్యకర్తకు సముచిత స్థానం కల్పిండం పట్ల ఆ పార్టీ మండల, జిల్లా నాయకులకు పార్టీ కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

# శివరాత్రి ముందు రోజు శివాలయాల దర్శనం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేటకు చెందిన పలువురు భక్తులు శివరాత్రి ముందు రోజు గురువారం వివిధ ప్రాంతాలలోని శైవ క్షేత్రాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మొదటగా చల్లూరు గ్రామంలోని శ్రీ శివ శంకర పార్వతి ఆలయంలో అష్టోత్తర పూజలు, యాదగిరిగుట్ట కొండపైన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని అనుబంధ ఆలయమైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు, నాగిరెడ్డిపల్లి శ్రీ రమణానంద మహర్షి ఆలయంలో బంగారు లింగానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, రాజాపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ ప్రెస్ ఫోటోగ్రాఫర్ బిర్రు శ్రీనివాసులు, రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం యువజన విభాగం అధ్యక్షులు నంగునూరు రాజు, రాజాపేట మండల ఆర్యవైశ్య మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, రాజాపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు, యాదగిరిగుట్ట లోటస్ టెంపుల్ ఆర్యవైశ్య సత్రం కార్యదర్శి ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## హజ్ కమిటీ మెంబర్‌గా ఎండి.షరీఫ్ ద్దీన్

*గుండాల ప్రభాతవార్త:*



రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులుగా మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.షరీఫ్‌ద్దీన్ పదవి బాధ్యతలు స్వీకరించారు. గురువారం హైదరాబాదులోని రాష్ట్ర హాట్ కమిటీ కార్యాలయంలో శేరిఫోద్దిన్ పదవి బాధ్యతలు స్వీకరించారు. గత రెండు పర్యాయాలుగా మండల కో ఆప్షన్ సభ్యులుగా ఆయన బాధ్యతలు నిర్వహించారు. మరో మారు రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్‌గా నియామకం జరగడం పట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్, నాయకులు ఇమ్మడి దశరథ, దొడ్డబోయిన నరేష్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# చల్లూరు శివాలయంలో రుద్ర హవనం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలోని శ్రీ శివ శంకర పార్వతీ దేవాలయం 16వ మహాశివరాత్రి మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు విశేష కార్యక్రమాలు జరిగాయి. జక్కి కృష్ణవధాని ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. మూలమూర్తులకు అభిషేకం, స్థాపిత దేవత పూజలు, హోమాలు, పూర్ణాహుతి, అభిషేకం, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం సాయంత్రం రుద్ర హవనం, దుర్గ సప్తశతి, చండీహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం సాయంత్రం రుద్ర హవనం, దుర్గ సప్తశతి, చండీహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వినియోగం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి స్నేహలత దంపతులు ఇతర నిర్వాహకులు చల్లూరు గ్రామస్తులు పెద్దలు భక్తులు పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శుక్రవారం మహాశివరాత్రి



సందర్భంగా ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం రాత్రి శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం రథోత్సవ కార్యక్రమాలు జరగనున్నాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మాజీ సర్పంచ్ వంచ వీరారెడ్డి కోరారు.

## బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా కర్రె ప్రవీణ్ నియామకం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులుగా కర్రె ప్రవీణ్ కుమార్, రూరల్ అధ్యక్షులుగా గౌరాయపల్లి గ్రామానికి చెందిన గొట్టిపల్లి సత్యనారాయణలను నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారికి నియామక పత్రాలను అందజేశారు. యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన కర్రె ప్రవీణ్‌కుమార్ గత పదిహేను సంవత్సరాలుగా విశ్వహిందూ పరిషత్‌లో విశేష సేవలందించి, హిందూ ధర్మం కోసం ఎన్నో పోరాటాలు చేసినందుకు గుర్తించి అధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు. గొట్టిపల్లి సత్యనారాయణ బీజేపీ పార్టీలో సామాన్య కార్యకర్తగా పార్టీకి సేవలందించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కర్రె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. పార్టీట అందరిని కలుపుకొని పోతూ యాదగిరిగుట్ట పట్టణంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, పార్టీ ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు.



## మాధవరెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిపోయారు

### -ఎమ్మెల్యే కుంభం

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*


మాజీ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతి సందర్భంగా గురువారం భువనగిరిలో ఏరియా హాస్పిటల్ సమీపంలోని మాధవరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మంత్రిగా ఆయన ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం: బీజేపీ

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి కోట అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మొదటి విడత 69 కోట్ల నిధుల కేటాయించిన సందర్భంగా గురువారం యాదాద్రి జిల్లా కేంద్రంలో భువనగిరి బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు రత్నపురం బలరామ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దేశ అభివృద్ధికి బీజేపీ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో స్త్రీల పాత్ర ఎంతో గొప్పది

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 7 ప్రభాతవార్త

చైతన్యవంతమైన సమాజ అభివృద్ధిలో స్త్రీల పాత్ర ఎంతో గొప్పదని ఎండిఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఎండిఆర్ హైస్కూల్ నందు ఈనెల 8న ఇంటర్నేషనల్ ఉమెన్స్ డేను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెందాలన్నా, సమాజంలో మార్పు రావాలన్నా మహిళల ప్రాధాన్యత చాలా ముఖ్యమైనదని, అటువంటి గొప్ప పాత్రను పోషిస్తున్న మహిళలను ఈరోజు మనం సన్మానించుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో మహిళ టీచర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండిఆర్ హైస్కూల్ ఏవోపి నర్సిరెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు కార్యక్రమంలో పాలుపంచుకొని విజయవంతం చేశారు.



# అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 7 ప్రభాతవార్త

తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టె నాగరాజుయాదవ్ ఆధ్వర్యంలో అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇల్లు ఫణిగిరి రామస్వామి గట్ట వద్ద ఇండ్లను కేటాయించాలని గురువారం హుజూర్‌నగర్ ఆర్‌డివో కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గొట్టె నాగరాజు యాదవ్ మాట్లాడుతూ గతంలో ఎన్నికల సందర్భంగా నాటిఎంపి, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి ప్రైవేట్ టీచర్లలో కనీసం 60శాతం మందికి ఉండటానికి ఇండ్లు లేవని, చాలీచాలని జీతాలతో జీవితం కొనసాగిస్తున్నారని ప్రైవేట్ టీచర్ల సమస్యలను తెలియజేయగా డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని విన్నవించుకోగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రైవేట్ టీచర్లకు న్యాయం చేస్తానని సానుకూలంగా స్పందించారని తెలిపారుపట్టణంలో అర్హులైన ప్రైవేట్ టీచర్లందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఫణిగిరి రామస్వామి గట్టు వద్ద ఉన్న ఇండ్లను ప్రైవేట్ టీచర్లకు కేటాయించాలని హుజూర్‌నగర్ ఆర్‌డి వో కార్యాలయ సంబంధిత అధికారి డీఏవోకు ఇచ్చిన వినతిలో కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు పయ్యావుల ప్రకాశ్, యోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టె ఆంజనేయులు, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి కవిత, హుజూర్‌నగర్ మండల అధ్యక్షులు మన్నెం నాగరాజు, పట్టణ ప్రధాకార్యదర్శి కృష్ణకుమారి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి విజయ్‌కుమార్, నవీన్‌చారి, మండల ప్రచార కార్యదర్శి దివ్య, గరిడేపల్లి మండల ఇంఛార్జ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# తాగు నీటి సమస్య లేకుండా చూడాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి**

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 7 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని మునిసిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు వేసవికాలంలో తాగునీటి సమస్య అధిగమించేందుకు కావలసిన చర్యలు తీసుకునేందుకు ఈరోజు మునిసిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి వేసవికాలం ప్రారంభమైనందున మున్సిపాల్టీలోని అన్ని వార్డులలో ప్రజల అవసరాలకు, మరియు తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపాల్టీఅధికారులను ఆదేశించారు. అదేవిధంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని వాటికి అవసరమయ్యే నిధులను వారి దృష్టికి సమావేశం ద్వారా తీర్మానం చేసి పంపుతున్నామని తెలిపారు. ఇదేవిషయం కౌన్సిల్ సభ్యులకు తెలిజేయడం జరుగుతుందని తెలిపారు. కౌన్సిల్ సభ్యులు తమ వార్డుల్లో ఉన్న మంచినీటి సమస్యను తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి కొరత విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని చైర్మన్ గెల్లి అర్చన రవి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినందుకు అలాగే కావలసిన నిధులను మంజూరు చేయడం సంతోషకరమన్నారు. రానున్నవేసవి లో నీటి ఎద్దడి లేకుండా అందరం ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేద్దామని తెలిపారు. మౌలిక వసతులకు అవసరమైన నిధులకు ప్రవేశపెట్టిన అంశాలకు ఏకగ్రీవంగా కౌన్సిల్లందరు మద్దతు తెలపడం స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కమీషనర్ కె.శ్రీనివాసండ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# క్రైస్తవ పాస్టర్ల నూతన కమిటి ఎన్నిక

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 7 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న హోప్ పెంతోకోస్తు చర్చినందు గురువారం యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. హుజూర్‌నగర్ మండల కోర్ కమిటి పెద్దలుగా మీసా దేవసహాయం, మేడిపాల్, యాసారపు వెంకటరత్నం, తలకప్పల దయాకర్‌ల అధ్యక్షతన పజూర్‌నగర్ మండల అధ్యక్షులుగా పాతకోటి జాషువా, ఉపాధ్యక్షులుగా రాజారావు, కార్యదర్శిగా కుర్రి ఆశీర్వాదం, కోశాధికారిగా తలకప్పల ఫ్రెడరిక్‌లను హుజూర్‌నగర్ మండల, పట్టణ పాస్టర్లు ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన కమీటి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి, హుజూర్‌నగర్ అభివృద్ధి ప్రదాత, నీటిఎరుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో క్రైస్తవుల అభివృద్ధిలో కృషి చేస్తామని, హుజూర్‌నగర్ పట్టణంలో ఉన్న సమాధుల స్థలలో మౌలిక వసతుల కొరకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సాంక్షన్ చేయించిన రూ.50 లక్షల నిధులపట్ల మరోసారి హర్షం వ్యక్తం చేశారు. హుజూర్‌నగర్ పట్టణ,మండల, క్రైస్తవుల అభివృద్ధిలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎప్పుడు అందుబాటులో ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ పట్టణ, మండల పాస్టర్లు ఆమోసు, పీటర్, మందా ఇస్సాక్, రవికాంత్ గంటల, జాకోబ్, జోసెఫ్, ఫిలిప్, ఏసుపాదం, ఇమాన్యుయేల్, ఎం.ఎస్.రాజు,.యోసేబు పాల్గొన్నారు.






## మేళ్లచెరువు తిరునాళ్ల జాతర గొప్పగా జరగాలి

మేళ్లచెరువు మార్చి 7 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయప్రాంగణంలో మహా శివరాత్రి సందర్భంగా ఈనెల 8వ తేదినుంచి ఐదు రోజులపాటు జరుగు కళ్యాణ మహోత్సవాలు, తిరునాళ్ల జాతర కార్యక్రమాలు గొప్పగా జరగాలని భారీ నీటిపారుదల, పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గువారం మంత్రి హైద్రాబాద్ క్యాంప్ కార్యాలయంలో కళ్యాణ బ్రహోత్సవాల వాల్ పోస్టర్లను, ఎద్దుల పందేల, ఆటలపోటీల ఇంకా వివిధ కార్యక్రమాల వాల్‌పోస్టర్లను, కరపత్రాలను ఆహ్వానించారు. గతంలోకన్నా శివరాత్రి ఉత్సవాలు అతి భారీస్థాయిలో భక్తి శ్రద్ధలతోగొప్పగా జరపాలని, రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరగాలని ఉత్తమ్ కోరారు. మంత్రి ఉత్తమ్ దంపతులను ఐదురోజుల కార్యక్రమాలలో పాల్గొనాలని కోరుతూ ఆలయ ధర్మకర్తలు ఆహ్వానించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, సైదేశ్వరరావు, భాస్కర్‌రెడ్డి, గోవిందరెడ్డితోపాటు గ్రామ పెద్దలు, ధర్మకర్తలు, జాతర కమిటీల సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదలు గుడిసెలు వేసుకున్న స్థలాలకు పట్టాలు, నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

నేరేడుచర్లటౌన్ మార్చి 7 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని సర్వే నెం.243, 254 ప్రభుత్వ స్థలంలో సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో పేదలు, వలస కూలీలు గుడిసెలు వేసుకున్న స్థలాలకు పట్టాలు ఇచ్చి గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్యలుడిమాండ్ చేశారు. గురువారం నేరేడుచర్లలో సర్వే నెం.243, 254లలో గుడిసెలు వేసిన స్థలాన్ని పరిశీలించిన సం

దర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న సుమారు 250 మంది పేదలు, కూలీలు,గత ఆరు సంవత్సరాల నుండి ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. వీరంతా చుట్టుపక్కల గ్రామాల నుంచి పది సంవత్సరాల క్రితంవలస వచ్చి కూలీ పనులు చేసుకుంటూ బ్రతుకులు వెళ్లదీస్తున్నారని, ఇండ్లు కిరాయి దొరక్క, దొరికినా కిరాయి కట్టలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై అనేకమార్లు ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్‌కు నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం శూన్యమైందన్నారు. మంత్రిఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవ తీసుకొని గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇప్పించి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో పేదలకు ఇల్లు వచ్చేంత వరకు ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య,ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్‌డి.హుస్సేన్, పిఓడబ్ల్యు నియోజకవర్గ కన్వీనర్ సందా సత్తమ్మ, మరియమ్మ, మల్లీశ్వరి, పావని, లక్ష్మి, సోవమ్మ, సుజాత, ఫాతిమా, మాలంబి, శ్యామల, సుమలత, దుర్గయ్య, గోపి, లక్ష్మయ్య, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరు సహకరించాలి

## జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే

మేళ్లచెరువు మార్చి 7 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయప్రాంగణంలో గురువారం మహా శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవ తిరునాళ్ల జాతర ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే పరిశీలించారు. శాంతి భద్రతలకు ప్రతి ఒక ్కరు సహకరించాలని,భక్తి శ్రద్ధలతో, ఆచార సారప్రదాఆయలతో కార్యక్రమాలనిర్వహణ ఉండాలని కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలలో అశ్లీలతకు తావులేకుండా సాంప్రదాయ బద్ధంగా మహిళలంతా చూసేవిధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో డిఎస్పీ శ్రీధరరెడ్డి, సిఐ రజితారెడ్డి, ఎస్ఐ పరమేష్‌తోపాటు ఆలయ అధికారులు, ధర్మకర్తలు, ప్రజాప్రతినిధులు,



వేదపండితులు, ధర్మకర్తలు, జాతర కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# సమాజంలో ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలి

కొండమల్లేపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:

సమాజంలో ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని జిల్లా సహిత విద్య సమన్వయకర్త దివ్యాంగుల పిల్లల విద్యావిభాగం వంగూరి వీరయ్య అన్నారు. కొండమల్లేపల్లి ప్రాథమి పాఠశాలలో గురువారం నిర్వహించిన భవిత కేంద్రమును నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి జిల్లా సహిత విద్య సమన్వయ కర్త దివ్యాంగుల పిల్లల విద్యావిభాగం వంగూరి వీరయ్య సందర్శించారు. అనంతరం దివ్యాంగ పిల ్లల విద్యాకార్యకలాపాలను సంబంధిత రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశ్రారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వేసే ప్రతి అడుగుకు అంగవైకల్యం అడ్డుకారాదు అని, మనోస్థైర్యంతో ముందుకు వెళ్లాలనే యోచనతో దివ్యాంగులకు భవిత కేంద్రాలు శిక్షణ అందిస్తున్నాయన్నారు. నిత్యకృత్యాలతో పాటు విద్య స్పీచ్‌థెరఫీ తదితరాల్లో వారికి మెళుకువలను నేర్పిస్తునా ్నయని పుట్టుకతో చిన్న వయస్సులో వైకల్యం ఏర్పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి భరోస్సానిస్తాయన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు విశిష్ట సేవలందిస్తూ అండగా నిలుస్తున్నాయని దివ్యాంగ పిల్లల విద్య కొరకు నిర్వహించబడుతున్న భవిత



కేంద్రము మండల పరిధిలోని గ్రామాలలో ఉన్న 6 నుండి 18 సంవత్సరాల వయస్సులోపు దివ్యాంగ పిల్లలు సద్వినియోగపరు చ్కోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు జిలకర భాస్కర్, సూరేపల్లి త్రివేణి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీను, ఆయా మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొండంపేట వాసికి ఉస్మానియా డాక్టరేట్

గుండాల ప్రభాతవార్త:

అడ్డగూడూరు మండలం కొండంపేట గ్రామానికి చెందిన చిప్పలపల్లి నాగరాజు భూగర్భ శాస్త్రంలో ప్రొఫెసర్ జి.ప్రభాకర్ పర్యవేక్షణలో మహబూబ్‌నగర్ జిల్లా మద్దూరు మండలంలో త్రాగు, సాగునీటి ప్రయోజనలు, భూగర్భ జల నాణ్యత అంశంపై పరిశోధన జరిపినందుకుగాను అతనికి గురువారం ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. అత్యంత కింది స్థాయి నుంచి వెళ్లి వందేళ్ల చరిత్ర ఓయూ నుండి పీహెచ్‌డీ పట్టాను సాధించడంపై గ్రామస్తులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. పట్టా పొందిన నాగరాజుకు యూనివర్సిటీ ప్రొఫెసర్లు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందేళ్ళ చరిత్ర గల ఓయూలో పీహెచ్‌డీ పూర్తి చేయడం గర్వంగా ఉందన్నారు. క్రింది స్థాయి నుంచి సాగిన నా ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఎప్పటికీ రుణపడి



ఉంటానన్నారు. సమాజ అభివృద్ధిలో ఎల్లప్పుడూ నా వంతు పాత్ర పోషిస్తానని ఆయన తెలిపారు.

# ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా అభివృద్ధి చేస్తా

## -మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూరు పురపాలికను అందరి సహకారంతో అభివృద్ధి చేస్తామని నూతనంగా ఎన్నికైన పుర అధ్యక్షురాలు గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. గురువారం మోత్కూరు మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మోత్కూర్ మండల, పట్టణ రెడ్డి సంక్షేమ సంఘం ఆర్యవైశ్య సంఘం, స్థానిక మెకానికుల సంఘం నూతన పురపాలిక చైర్పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డిలను, కౌన్సిలర్లను, కోఆప్షన్ సభ్యులను ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ మహిళా దినత్సోవాన్ని పురస్కరించుకొని రెడ్ క్రాస్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానికంగా స్వయం కృషితో ఎదుగుతున్నటువంటి మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విశ్రాంత అదనపు కలెక్టర్ రావుల మహేందర్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా



కోశాధికారి దేవకన అంజయ్య, జిల్లా డైరెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి, రాజిరెడ్డి, శంకర్ రెడ్డి, ఎస్ఎన్ చారి, ఎంపీడీవో పి.మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి



## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

శాలిగౌరారం ప్రభాతవార్త:



శాలిగౌరారం మండల వంగమర్తి మిషన్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో గురువారం నిర్వహించిన స్వపరిపాలనలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించారు. ఫ్యాన్సీ డ్రెస్ ప్రోగ్రాం కూడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎస్ఆర్ థెరిస్సా, హెచ్ఎం ఎస్ఆర్ మేరీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కృత్రిమ కొరత సృష్టించిన, అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు

### -ఏడీఏ రామారావు నాయక్

శాలిగౌరారం ప్రభాతవార్త:



ఎరువుల, విత్తనాల కొరత సృష్టించిన, అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయం శాఖ ఏడీఏ రామారావు నాయక్ హెచ్చరించారు. గురువారం ఆయన శాలిగౌరారంలోని పలు ఎరువుల షాపులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రామారావు నాయక్ మాట్లాడుతూ.. షాపు యజమానులు ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు చేపట్టాలన్నారు. నిబంధనలు పాటించి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయించాలన్నారు. కొనుగోలు చేసిన రైతులు తప్పని సరిగా రషీదులు తీసుకోవాలన్నారు. వ్యాపారులు క్రమం తప్పకుండ లైసెన్స్‌లను రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి సౌమ్య శృతి, ఏఈఓలు శ్రవణ్ కుమార్, నవీన్ కుమార్ పాల్గొన్నారు

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మోత్కూర్ ప్రభాతవార్త:

పాలడుగు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల యందు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం విద్యార్థులు తమకు ఇష్టమైన ప్రభుత్వ ఉద్యోగులుగా, రాజకీయ నాయకులు విభిన్న పాత్రలలో చక్కగా నిర్వర్తించడం జరిగింది. ఈ వేడుకకు ప్రత్యేక ఆహ్వానితులుగా గ్రామ మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్ విచ్చేసి నేడు విద్యార్థుల స్వపరిపాలన సాకారం దిశగా వెళ్లాలని శుభాశీస్సులు తెలియజేశారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త



తన పని చూసుకుని తిరిగి ఇంటికి వెళుతున్న వృధ్ధుడు అనంతలోకాలకు వెళ్ళిన సంఘటన గురువారం నార్కట్‌పల్లి శివారులో వేణు గోపాలస్వామి ఆలయం ఆర్చి వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల గ్రామానికి చెందిన ఐతరాజు ముత్తిలింగం (75) జాతీయ రహదారి -65 పై నార్కట్‌పల్లి శివారులోగల పీర్ సాబ్ నర్సరీ మొక్కల వద్దకు వెళ్ళి తన పని చూసుకుని తిరిగి చిట్యాలకు వెళ్ళడానికి గోపలాయిపల్లి ఆర్చి వద్ద తన టివిఎస్‌పై యుటర్న్ తీసుకుంటుండగా హైద్రాబాదు నుండి విజయవాడ వైపు వెళుతున్న ఎపి39ఎమ్‌వై5677 నంబరు గల కారు డ్రైవర్ ఢీకొట్టగా ముత్తిలింగం బలమైన రక్త గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.

## మీసేవా కేంద్రాన్ని కొనసాగించాలి - కొమ్ము యాదయ్య

నార్కట్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా ఉండి ఎన్నో సేవలను ప్రజలకు అందించే మీ సేవా కేంద్రాల ద్వారా గ్రామాలలో ఉండే ప్రజలకు ఎంతో ఉపయోగముంటుంది. అయితే తమ గ్రామంలో ఉన్న మీసేవా కేంద్రాన్ని మరో చోటుకు తరలించడానికి యత్నాలు జరుగుతున్నాయని తెలిసి తమ గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరుతూ అక్కెనపల్లి మాజి ఎంపిటిసి సీనియర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము యాదయ్య జిల్లా కలెక్టర్‌ను కోరారు. బుధవారం కలెక్టర్‌గారికి అందించిన వినతిపత్రంలో ఆయన ఈమేరకు పేర్కొన్నారు. గతంలో ఒక వ్యక్తికి మీసేవా కేంద్రం నిర్వహణ మంజూరుకాగా సదరు వ్యక్తి ఆ కేంద్రాన్ని సరిగా నిర్వహించకపోగా ఆ కేంద్రాన్నిఇ మరొకరికి అప్పజెప్పారు. వీరెవరు ఈ కేంద్రాన్ని సరిగా నిర్వహించకపోవడంతో గ్రామస్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు అక్కెనపల్లికి చెందిన మీసేవా కేంద్రాన్ని యధావిధిగా కొసాగించాలని, కేంద్రాన్ని నిర్వహించడానికి గ్రామంలో ఎంతో మంది నిరుద్యోగ యువత సిద్దంగా ఉన్నారని , అవకాశం లబిస్తే గ్రామప్రజలకు సేవలందిండానికి మీసేవా కేంద్రాన్ని పునరుద్ధరించాలని కోరారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## దసర గుడి గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన

నార్కట్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త



ఆర్‌టిసి బస్టాండ్ ప్రహరీ ఆవల ఉన్న దసరగుడిని అటు రోడ్డు విస్తరణ అధికారులు ఇటు ఆర్‌టిసి యాజమాన్యం కూల్చివేసినందుకు గాను గ్రామస్థులే పూనుకుని ఆలయ గోడల పునర్‌నిర్మాణానికి గ్రామ పెద్దలు బుధవరాం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట మేరకు అధికారులు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. గ్రామంలో గ్రామ దేవతల ఆలయాల నిర్మాణాలతో పాటు ఈ దేవాలయాన్ని కూడా నిర్మిస్తామని ఈ విషయాన్ని ఎట్టి పరిస్థితో కూడా వదిలిపెట్టేది లేదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామదేవత ఆలయాల పునర్‌నిర్మాణ కమిటి సభ్యులు, గ్రామస్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సుకు ముందుంటా - ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త

మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామ రైతుల చిరకాల కోరికగా నిలిచిన ఐకెపి సెంటర్‌ను త్వరతలో ఏర్పాటు చేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంను గ్రామ ప్రజల పక్షాన ఆపధర్మ సర్పంచ్ నూకల శంకర్ పలువురు నాయకులతో కలిసి కోరగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ రైతుల శ్రేయస్సుకు తాను ఎల్లవేళలా ముందుంటానని తెలుపుతూ అతిత్వరలో గ్రామంలో ఐకెపి సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీనిపై ఆయనకు వారు ధన్యవాదములు తెలిపారు.

# శివరాత్రి ఉత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

నార్కట్‌పల్లి, మార్చి 7 ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. బుధవారం దేవాలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి కార్యక్రమ ప్రచార కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అమితమైన కటాక్షాన్ని కలిగించే భోళాశంకరునికి అత్యంత ప్రీతికరమైన మహాశివరాత్రి ప్రత్యేక పూజా కార్య క్రమాలకు విచ్చేసే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్, ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మలు తెలిపారు. శివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజార్చనలు, అభిషేకములు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ఉదయం 4 గంటలకు నాదస్వరము, సుప్రభాతము, 5 గంటలకు ప్రాత:కాలార్చన, శ్రీ స్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకము, 8 గంటలనుండి అభిషేకములు, సాయంత్రం 4 గంటలకు గట్టు క్రింద అమ్మవారి ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు, 5 గంటలకు గట్టుపై స్వామి వారి సన్నిధిలో మహానివేదన, నీరజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వినియోగంము, బిల్వార్చన, బిల్వాష్టోత్తర శతనామావళి, 6 గంటలకు మహాశివరాత్రి మహోత్సవముపై డా॥పి.రామలింగేశ్వర శర్మ గారిచే ప్రవచనములు, రాత్రి 8 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు “జాగరణ”, రాత్రి 12 గంటల నుండి లింగోద్భవకాల విశేష అభిషేకములు, శనివారం ఉదయం 4 గంటలకు నాదస్వరము, 4.30కు సుప్రభాత సేవ, ప్రాత:కాలార్చన, ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం 12 గంటలకు వమానివేదన, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థప్రసాద వినియోగం నిర్వహించబడుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో మాజి సర్పంచ్ నేతగాని కృష్ణ, స్థానిక నాయకులు వారాల రమేశ్, గడుసు శశిధర్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల రూరల్, మార్చి 07, ప్రభాతవార్త:** గ్రామాలాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో రూ. 10లక్షలు, వనిపాకల గ్రామంలో రూ. 10లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కట్టుబడి ఉందన్నారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా గుత్తేదారులు పనులు చేయాలని అధికారులు నిబంధనల ప్రకారం పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి బుర్రి రవీందర్‌రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, కట్టంగూర్ మల్లేష్, ఏళ్ళ వెంకట్‌రెడ్డి, కొండేటి మహిపాల్‌రెడ్డి, బట్టు అయిలేష్, బద్దుల లింగస్వామి, చింత వెంకన్న, గుడిసె యాదయ్య, కొండేటి ధర్మారెడ్డి, కంబాలపల్లి కొమురయ్య, మేడి గణేష్, సిరిపంగి గోపాల్, మేడి శ్రీను, బెల్లి సైదులు, మేడి వీరస్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్

నకిరేకల్, మార్చి7 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ సూల్లో గురువారం ప్రైమరీ విద్యార్థులు ఎగ్జిబిషన్ ప్రోగ్రాంను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పర్యావరణం, జలవనరుల సంరక్షణ, వాతావరణ కాలుష్యం, ఖగోళ, జీవ, రసాయన ఎరువులు, భూసార పరిరక్షణ, కలుషిత ఆహారం, అడవుల పరిరక్షణ, ఆరోగ్య సమస్యలు తదితర అంశాలపై విన్నూత్న రీతిలో ప్రదర్శనలు నిర్వహించి చూపరులను ఆకట్టుకున్నారు. పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పలువురు ప్రముఖులు, విద్యార్థులు ప్రదర్శనను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరెందర్‌రెడ్డి, ప్రిన్స్‌పాల్ జె.ఎస్ మణి, ఉపాద్యాయులు రషీద్, మురళి, నరేష్, ప్రవీణ్, అస్మా, సుమయా, పూనమ్, లావణ్య, కరుణ పాల్గొన్నారు.

## గ్రామాల్లో మంచినీటి ఎద్దడి రాకుండా చూడాలి

సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వీరేశం



**కట్టంగూర్,మార్చి 7,ప్రభాతవార్త :** ఎండల తీవ్రత పెరుగుతున్నందున గ్రామాలలో ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి జిల్లా ముత్తి లింగయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత వివిధ శాఖల ఎజెండా నివేదికలను సంబంధిత అధికారులు శాఖల వారీగా మండల సభలో సభ్యులకు చదివి వినిపించారు. మత్స్యశాఖ అధికారిణి రేణుకను మండలంలో ఎన్ని సొసైటీలు ఉన్నాయని, సొసైటీలలో కొత్త సభ్యులను చేర్చే అవకాశం ఉందా? అని మాజీ జడ్పీటిసి, కట్టంగూర్ ఎంపిటిసి 2 మాద యాదగిరి సభలో ఆమెను ప్రశ్నించారు. మండలంలో 12 మత్స్య సొసైటీలు ఉన్నాయని, కొత్త సభ్యులను ప్రస్తుతం చేర్చడానికి వీలు లేదని అవకాశం ఉంటే మండల పరిషత్ కు తగు సమాచారం అందిస్తామని ఆమె తెలిపారు. ఆసిఫ్ నగర్ కాలువ ఆయకట్టు ఏఈ మండల సభకు గైర్హాజర్ కావడం పట్ల కట్టంగూర్ ఎంపిటిసి 2 మాద యాదగిరి మండల సభలో అతనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎంపిపి ముత్తిలింగయ్య స్పందించి ఆసిఫ్నగర్ ఏఈతో త్వరలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఆ శాఖ పనితీరు పై సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. గ్రామాలలో తాగునీటి ఎద్దడిని అధిగమించేందుకు మండలానికి రూ.20 లక్షలు నిధులను మంజూరు చేస్తానని ఎమ్మెల్యే వేముల సభలో మండల సభ్యులకు హామీ ఇచ్చారు. గ్రామాలలో త్రాగునీటి సౌకర్యం రాకుండా తక్షణమే ముందస్తుగా పక్కా ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ మండల ఏఈ నవీన్‌ను ఎమ్మెల్యే వీరేశం ఆదేశించారు. ఉపాధిహామీ పథకంలో కూలీలకు ఎక్కువ పని దినాలను కల్పించినట్లయితే తద్వారా ఎన్‌ఆర్‌ఈజిఎస్ పథకం పని దినాల ద్వారా సిసి రోడ్డు, గ్రామ పంచాయతీ నూతన భవనాలు, మురుగు కాల్వలు తదితర పనులను ఎక్కువ సంఖ్యలో చేసుకునే లభిస్తుందని, అందుకు అనుగుణంగా మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో ఉపాధి కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించాలని ఏపిఓ కడియం రాంమోహన్‌ను ఎమ్మెల్యే వీరేశం ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్‌రావు, మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపిడిఓ సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, ఎంపిఓ సన్నీ అబ్రహం, ఆర్ డబ్ల్యూస్ ఏఈ నవీన్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్ రెడ్డి, ఉపాధిహామీ ఏపిఓ కడెం రామ్మోహన్, ఏపిఎం సంకు వారి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పాలడుగు హరిక్రిష్ణ, ఈదులూర్, కురుమర్తి ఎంపిటిసి తవిడబోయిన భవాని, వల్లపు నాగలక్ష్మి, వివిధ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి శివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం

- మంత్రి ఉత్తమ్ సహకారంతో రూ.12లక్షల అభివృద్ధి పనులు
- ఉత్సవాలకు మంత్రి ఉత్తమ్ రాక
- చైర్మన్ సత్యనారాయణ

**నేరేడుచర్లటౌన్ మార్చి 7 ప్రభాతవార్త :** నేరేడుచర్ల మండలంలోని సోమారం గ్రామ పంచాయితీ పరిధిలోని చారిత్రాత్మక మూసీనది ఒడ్డున గల సోమప్ప దేవాలయంలో ఈనెల 8న శివరాత్రి సందర్భంగంభక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆలయ కమిటి చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ అన్నారు. ఆయన గురువారం సోమప్ప ఆలయంలో జడ్పీటి సి రాపోలు నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరపరాలశాఖ మంత్రి కెప్టెన నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రహదారి మరమ్మతులకు రూ.10 లక్షలు, మంచినీటి బోరుకు రూ.2 లక్షలు మంజూరు చేయగా పనులు పూర్తి చేసినట్లు పేర్కొనారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమప్ప ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొననున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాటి అసౌకర్యం



కలగకుండా ప్రతే ్యక కూ ్య లైన్లు, త్రాగునీటి సౌకర్య ం, ఎండవేడిమి తగలకుండా షామియానాలు, వైద్యశిబిరం తదితరాలు ఏర్పాటు చేసినట్లు తెలిఎరు. సోమప్ప చైర్మన్‌గా తన నియామకానికి సహకరించిన నేరేడుచర్ల మండల సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞ ్ఞతలు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నేరేడుచర్ల ఎస్ఐ రవీంద్రనాయక్ ఆధ్వర్యంలో సుమారు 30మంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ వైస్ చైర్మన్ లొడంగి లక్ష్మయ్య, మాలోత్ బాలమణి, పగిడిమర్రి సోములు, చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్ రంగారెడ్డి, ఐఎన్‌టియుసి జిల్లా నాయకుడు రహీం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్, కృష్ణారావు, తాళ్ల సురేష్‌రెడ్డి, భుజంగరావు, సంజీవరెడ్డి, శ్రీను, గోవర్ధన్, సైదులు, అఖిల్, పెద్దపంగ విజయ్, రవి, బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లాలో రానున్న ఎన్నికలు!

**నల్లగొండ, మార్చి 07, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లాలో రానున్న పార్లమెటు ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అంధించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కోరారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఓటర్ల సంఖ్యకు అనుకూలంగా పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, స్థలం మార్పుల పై సైతం రాజకీయ పక్షాలు పూర్తి సహకారం అందించాలని అన్నారు. గురువారం ఆమె తన చాంబర్‌లో రానున్న పార్లమెంటు ఎన్నికలలో పోలింగ్ స్టేషన్ల నిర్ధాణ, వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు అంశాలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఓటర్ల సంఖ్య 1500 దాటిన చోట ఆక్సీలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, అలాగే ఓటరు నివాసానికి పోలింగ్ కేంద్రానికి మధ్య 2 కిలోమీటర్లకు మించి దూరం ఉన్న చోట పోలింగ్ కేంద్రం స్థలం మార్పుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. నల్లగొండ జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో ప్రస్తుతం 1633 పోలింగ్ స్టేషన్లు ఉండగా, క్షేత్రస్థాయిలో ఈ ఆరో ఓలు పరిశీలించిన మీదట 43 ఆక్సీలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు, అలాగే 36 పోలింగ్ కేంద్రాల స్థలం మార్పుకు ప్రతిపాదించిన దృష్ట్యా ఈ ప్రతిపాదనలు ఎన్నికల సంఘానికి పంపించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయగా,



వారు దానిని పరిశీలించి ఆమోదం తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రులు ఎమ్మెల్సీ నియోజకవర్గంలో కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వారు ఈ నెల 14 వరకు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఈ విషయంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిదులతో కోరారు. అర్హులైన వారు ఈ నెల 14లోగా ఓటరుగా నమోదు చేసుకొని ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేవారు 2023 నవంబర్ నాటికి డిగ్రీ పూర్తి చేసి 3 సంవత్సరాలు నిండి ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి పోతపాక లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ మెంబర్ ఎన్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దేవుడు వరమిచ్చినా.. పూజారి కరుణించనట్లుగా మారిన పారిశుద్ధ్య కార్మకుల వేతలు

నేటికీ నాలుగు మాసాలుగా అందని వేతనాలు..

లబోదిబోమంటున్న పారిశుద్య కార్మికులు

ప్రభాతవార్త - సంస్థాన్‌నారాయణపురం : దేవుడు వరం ఇచ్చినా.. పూజారి కరుణించనట్లుగా మారింది. నేడు పారిశుద్య కార్మికుల పరిస్థితి. ప్రభుత్వం ప్రతి నెల 1వ తేదీన వేతనాలను అం ద జే స్తా వ ు ని చెప్పినప్పటికీనీ సంబంధిత అధికారులు అందుకు అనుగుణంగా పనిచేయడం లేదన ్న విమర్శలు లేకపోలేదు. ప్రభుత్వాలు, పాలకులు మారినా కార్మికుల తలరాతలు మాత్రం మారడం లేదు.



మూడు నుంచి ఆరు మాసాలుగా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్య కార్మికులకు వేతనాలు అందక ఇబ్బందులకు గురౌతున్నారు. సంస్థాన్‌నారాయణపురం మండల పరిధిలో 31 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో పారిశుద్యం కార్మికులుగా 163 మంది పనిచేస్తున్నారు. కార్మికులు గ్రామాల్లో మురుగు కాల్వలు, వీధులు, పరిసరాల పరిశుభ్ర పర్చడం, మొక్కలకు నీరు పోయడం, మంచినీటి సరఫరాతో పాటు గ్రామాల్లో పరిశుభ్రతను ఎప్పటికప్పుడు మెరుగుపరిచేందుకు నిరంతరం పాటుపడుతున్నారు. కానీ వారి జీవితాల్లో జీతాలు అందక కుటుంబ పోషణ భారంగా మారుతుంది. నెలవారిగా వేతనాలు రాకపోవడంతో రోజు వారి ఖర్చులకు కూడా అప్పులు చేయాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నెల 1వ తేదీన వేతనాలను తమ ఖాతాల్లో జమ చేస్తామని చెప్పినా దేవుడు వరం ఇచ్చినా పూజారి కరుణించనట్లుగా సదరు అధికారులు పారిశుద్య కార్మికుల పట్ల చిన్నచూపు చూస్తున్నారు. ఈ విషయంపై ఎంపిఓను వివరణ కోరగా గత మూడు నెలలుగా పారిశుద్య కార్మికులకు వేతనాలు రాలేదన్న విషయం వాస్తవమేనన్నారు. ఎస్‌టిఓలో బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఖాతాలు ఫ్రీజింగ్ ఉండటం వల్ల వేతనాలను ఇవ ్వలేకపోయామని, అందరికి చెక్కులు సిద్ధం చేశామని, ఒకటి, రెండు రోజుల్లో వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ప్రభుత్వ విఫ్



**ఆలేరు,ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రైతుబంధు, రైతు రుణమాఫీ గిట్టుబాటు ధరను రైతు క్షేమమే సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆడేం సంజీవ రెడ్డి, ఎంపీపీ గందమాల అశోక్, చీర శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, సింగల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, సెక్రటరీ జనరల్ మల్లెల శ్రీకాంత్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, జుకంటి రమేష్, కర్రే అజయ్, పర్రె రమేష్, జహంగీర్, గాజుల దశరథ, మన్నే సంతోష్, కుళ్ళ నర్సింహులు, బీదని భాస్కర్, తుంగ కుమార్, ఎండీ బాబా తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఏ రంగంలో కూడా తక్కువ కాదు

-జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండాగే



**వలిగొండ, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గురువారం భువనగిరిలోని లింగ బసవ ఫంక్షన్ హాలులో జిల్లా మహిళా శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చాలా గొప్ప పనిచేశారని, భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారని, ఇది ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ముందు చూపుతో కల్పించిన హక్కు అని అన్నారు. బ్రిటిష్ కాలంలో సావిత్రి బా పూలే విశేష కృషి చేసి మహిళలకు పాఠశాలలు ఏర్పాటు చేయడం వలన మహిళలకు మంచి అవకాశాలు వచ్చాయని, ప్రతి రంగంలో మహిళలు ఉన్నారని తెలిపారు. మహిళల భద్రత కోసం బ్రూణ హత్యలకు, లింగనిర్ధారణకు వ్యతిరేక చట్టాలు వచ్చాయని, అలాగే ఫోక్సో చట్టం తదితర అనేక చట్టాలు రక్షణగా ఉన్నాయని తెలిపారు. పురుషులతో పాటు మహిళలు ఆర్మీలో ఉన్నారని, దేశరక్షణలో పాలుపంచుకుంటున్నారని, విమానయాన రంగంలో విశేషంగా ఉన్నారని, పర్వతారోహణ చేస్తున్నారని, మన జిల్లాకు చెందిన పర్వతారోహకురాలు అన్వితారెడ్డి గర్వకారణంగా ఉన్నారని, అంతేకాక స్థానిక సంస్థలలో మహిళలు ప్రజాప్రతినిధులుగా విశేష సేవలు అందిస్తున్నారని, నాయకత్వ లక్షణాలు కనబరుస్తున్నారని అన్నారు. మనం పిల్లల్ని పెంచే విధానంలో మహిళల పట్ల గౌరవం పెరిగేలా నేర్పాలని అన్నారు. అని రంగాలలో మహిళలు ఏ రంగంలో కూడా తక్కువ కాదని నిరూపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ బండారు జయశ్రీ, భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల, రాజాపేట ఎంపీపీ గోపగాని బాలమణి, ఆత్మకూరు ఎంపీపీ తండ మంగమ్మ, యాదగిరిగుట్ట జడ్పిటిసి తోటకూర అనురాధ, భువనగిరి జడ్పిటిసి బీరు మల్లయ్య, వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మ, భువనగిరి ఒకటో వార్డు కౌన్సిలర్ ఎల్లమ్మ, 9వ వార్డు నల్ల మాసు సుమ, వైస్ ఎంపీపీ వలిగొండ బాతరాజు ఉమ, ఎన్జీవో డాక్టర్ ప్రమీల, జిల్లా మహిళా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిడిపిఓలు స్వరాజ్యం, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేసిన శ్రీ మాత ఆశ్రమం ట్రస్ట్

**తుర్కపల్లి, ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండల నాయి బ్రాహ్మణ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన నాయి బ్రాహ్మణ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని శ్రీమాతా ఆశ్రమం సభ్యులు గురువారం అందజేశారు. గంధమల్ల గ్రామానికి చెందిన కొత్తపెల్లి యాదగిరి, తిరుమలాపూర్ గ్రామానికి చెందిన నాగపురి సత్తయ్య, రుస్తాపూర్ గ్రామానికి చెందిన కాదునూరి చెన్నయ్య మృతి చెందడంతో వారి కుటుంబాలను ఒక్కొక్క కుటుంబానికి మూడు వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని శ్రీమాతా ఆశ్రమం ట్రస్ట్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తొలిచుక్క కుమారస్వామి, తొలిచుక్క బుచ్చిరాజు, నాగపురి యాదగిరి, నాగపురి రాంబాబు, నాగపురి సాయిరాం, నాగపురి సాయితేజ, నాగపురి రమేష్, నాగపురి శేఖర్, నాగపురి నగేష్, భువనగిరి రాజు,



కొత్తపల్లి బాలయ్య, కొత్తపెల్లి బాల నరసయ్య, కాదునూరి ప్రవీణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ కిసాన్ సాంగ్ సభ్యత్వ నమోదు

**రాజాపేట ప్రభాతవార్త:**

భారతీయ కిసాన్ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాల గ్రామానికి చెందిన సంజీవరెడ్డి సహకారంతో జిల్లా నాయకులు కాకర్ల నవీన్‌కుమార్, వీ.అంజిరెడ్డి, సాదినేని రవీంద్ర పర్యవేక్షణలో ఉత్సాహంగా సభ్యులు నమోదు జరిగింది. గ్రామ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా నీలం అశోక్ గౌడ్, కార్యదర్శిగా రం సాయిలు, సభ్యులుగా కాకర్ల అనిల్, బేగంపేట రాజయ్య, రంగ వీరాస్వామి, కాకర్ల రాములమ్మ, రంగ సంతోష్ ఎన్నుకున్నారు.



దాదాపు 50 మంది సభ్యులు సభ్యత్వ నమోదు చేసుకున్నారు. సమావేశంలో విద్యుత్, ధాన్యం తరుగు, భూగర్భ జలాల తగ్గ చర్చకు వచ్చాయి.

# మైక్రోఫైనాన్స్‌ల మోసాలను అరికట్టాలి

**- బిఎస్పీ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు యడవెల్లి కృష్ణవేణి**

**నేరేడుచర్లటౌన్ మార్చి 7 ప్రభాతవార్త**

మైక్రోఫైనాన్ ్స ల మోసాలను అరికట్టాలని బిఎస్పీ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు యడవెల్లి కృష్ణవేణి డిమాండ్ చేశారు. గురువారం నేరేడుచర్ల పట్టణకేంద్రంలోఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అధిక డబ్బులు ఆశ చూపెట్ట డంతో చాలా మంది ఎంతో సులభంగా మైక్రోఫైనాన్ ్స ల మాయలో పడి ఎన్నో వేల రూపాయల డబ్బును నష్ట పోతున్నారన్నారు. సొంత ఇంటి పేపర్లను, ఆధార్‌కార్డ్, బాండ్‌పేపర్ పెట్టి కొన్ని బ్యాంక్‌లు స ్పందన, కీర్తన, మైక్రోఫైనాన్ ్స ల పేర్లతో మహిళలకు తక్కువ వడ్డీల పేర్లతో పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. మరికొందరు అధిక వడ్డీలకు ఆశ చూపెడుతూ దారుణంగా మహిళలను మోసగిస్తున్న సంఘటనలు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో చోటు చేసుకుంటున్నాయని వెంటనే పోలీస్ యంత్రాంగం ఇటువంటి మైక్రో



ఫైనాన్స్‌ల మీద ఉక్కుపాదంమోపి వారు చేస్తున్న మోసాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రి సతీష్‌రెడ్డి, తక్కెళ్ల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సకలదేవీ దేవతలకు ఆహ్వాన ఉత్సవం

**మేళ్లచెరువు మార్చి 7 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం సకల దేవీ దేవతలను మహా శివరాత్రి ఐదురోజుల కళ్యాణ బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని కోరుతూ ఆహ్వాన ఉత ్సవ కార్య క్రమాలు ఆచార సాంప్రదాయ ప్రకారంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజాజలంతో ఆలయ పరిసరాలను శుద్ధిచేసి శివరాత్రి ఉత్సవ కార్య క్రమాలు నిర్విఘ్నంగా కొనసాగాలని ఆదిపూజ గణపతిసా ్వమివారిని ఆరాధించారు. రక్షాబంధనం, పారాయణం, మంత్రపుష్పాలతో అంకురార్పణ నిర్వహించారు. పరమేశ్వరి వాహనం నందీశ్వరుడిని అష్ట మంగళ రూపాలతో సిద్దపరిచిన ధ్వజపటాన్ని ప్రత్యేక పూజలతో ఆరాధించి ఆ లయ పవిత్ర ధ్వజస్థంభంపై ఆవిష్కృతం చేసి ధ్వజారోహణం ద్వారా సకల దేవీదేవతలకు కబురుపంపి ఆహ్వానించే బాధ్యతలను నందీశ్వరస్వామివారికి శైవ, ఆగమ విధానాలతో నిర్వహించారు. శుభములు కలగాలని వివిధ క్రతువులు, పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి ఐదు రోజుల దైవ కార్య క్రమాలలో సమస్త దేవీ దేవతలందరు తప్పనిసరిగా ఉండాలని ఆచార సాంప్రదాయానుసారం వివిధ అర్చనలు, ప్రార్ధనలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో వేద పండితుల్తులికొంకపాక రాధాకృష్ణమూర్తి, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, ధర్మకర్తలు ఓరుగంటి నర్సింహారావు, కమతం శ్రీనివాసరావు, పద్మ, విష్ణువర్ధనశర్మ, గణేష్, గోవిందరెడ్డి, నారాయణరెడ్డి, నాగిరెడి ్డ, వెంకటేశ్వరరావు, శంభయ ్య, వెంకటేశ్వర్లు, చినబాబు, చందర్‌రావు, శంకర్, కొండారెడ్డి, నర్సింహారెడ్డితోపాటు జాతర కమిటీల సభ్యులు, భక్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సోమప్ప ఆలయంలో మహా శివరాత్రి పూజలు

**నేరేడుచర్లటౌన్ మార్చి 7 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలంలోని సోమవరం గ్రామపంచాయితీ పరిధిలోని చారిత్రాత్మక సోమప్ప దేవాలయంలో శివరాత్రి సందర్భంగా గురువారం భక్తి శ్రద్ధలతో ఘనంగాపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, వేదపండితులు సాగి నర్సింహామూర్తి ఆధ్వర్యంలో మహన్యాసపూర్వక రు ద్రాభిషేకం, సహస్ర లింగార్చన, నవగ్రహ హోమం, రుద్రహోమ ం, మహానైవేద ్యం, నీరాజన మంత్రపుష్పములు నిర్వహించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ పర్యవేక్షించారు. ఈ పూజా కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

**మోతె,7మార్చి,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బుర్కచర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్స వం ఘనంగా నిర్వహించారు. మండల నోడల్ అధికారి బిఎల్ఎన్ చారి మాట్లాడుతూ విద్యార్థిని ,విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. శాసన సభ్యులుగా కొండ అమూల్య, జిల్లా కలెక్టర్‌గా కొండ అనూష, డిఈవోగా టి. బాలాజి, ఎంఈవోగా నిమ్మరబోయిన గౌతమి, పాఠశాల ప్రధానోపాద్యాయులుగా కొండ సూర్యతేజలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు అనంతుల వెంకన్న, ఉపాద్యాయులు చెరుకు సింహాద్రి, ఎస్. రాములు, వై. అరుణ, ఎం. సురేష్, ఎస్. సురేష్ పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షుడిగా పూజారి కుమారస్వామి గౌడ్

**ఆలేరు,ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ ఆలేరు మండల అధ్యక్షునిగా పూజారి కుమారస్వామిని నియమిస్తూ గురువారం బీజే పీ మండల అధ్యక్షుడు కాంగ్రెస్యదర్శులు పాశం భాస్కర్, ఉట్కూరి అశోక్ గౌడ్‌లు భువనగిరి పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పూజారి కుమారస్వామి మాట్లాడుతూ.. మండల అధ్యక్షునిగా నియమించినందుకు గాను జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఉట్కూరు అశోక్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం పనిచేస్తానని తెలిపారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**మోటకొండూర్ ప్రభాతవార్త:**



మోటకొండూర్ మండల కేంద్రంలో గురువారం అంగరంగ వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామిదేవస్థానంలో ఆలయ ధర్మకర్త మారుమాముల జమున సదాశివుడు వేదపండితుల మధ్య శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణం చూడడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఇరుముడితో శ్రీశైలం బయలుదేరిన శివస్వాములు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలో మండలం రోజులు నియమ నిష్ఠలతో శివయ్యను పూజించుకొని శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం కోసం శివ స్వాములు బయలుదేరారు. గురువారం ఉదయం శివాలయంలో గ్రామానికి చెందిన శివస్వాములు ఏడపల్లి రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకున్నారు. ఇరుముడి కట్టుకున్న వారిలో పుట్ట శివ కార్తీక్, బోయిని కృష్ణ, బోయినీ మణికంఠ, పిడుగు బాబు, గడ్డమిది నర్సింగరావు, వల్లపు అశోక్, అరిగే శేఖర్, గంట భాస్కర్, కసిరబోయిన బాలకృష్ణ, ఏడపల్లి ప్రశాంత్, వీరభద్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా యాట పెంటయ్య నియామకం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన యాట పెంటయ్యను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ తెలిపారు. గురువారం ఆయన నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాట పెంటయ్య మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. రాబోవు కాలంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉట్కూరు అశోక్, మండల పార్టీట అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగడిని పునరుద్ధించాలని వినతి

మోత్కూర్ ప్రభాతవార్త:
మోత్కూరు మున్సిపల్ పరిధిలో ప్రతి ఆదివారం అంగడిని(సంతను) నిర్వహించలని గురువారం బీజేపీ మోత్కూర్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్‌కి పట్టణ శాఖ అధ్యక్షులు పోచం సోమయ్య వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వ్యాపారస్తుల, వినియోగదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ పాలకవర్గం వెంటనే అంగడిని జరిగేటట్టు చర్యలు తీసుకోవాలని మోత్కూరు బీజేపీ శాఖ కోరుతున్నాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు దొంతి నరసింహారెడ్డి, పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి చేకూరి మల్లేశం, పట్టణ ఉపాధ్యక్షులు ఆరే శ్రీనివాస్, ఎడ్ల రాము, నాయకులు జెనుకల దశరథ, నెలిగొండ మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.



## పైప్‌లైన్ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో ఉన్నటువంటి బోరు నుండి సుందరయ్య కాలనీ పైప్ లైన్ పనులు, 11వ వార్డులో అన్నెపు మురళి ఇంటి నుండి వాటర్ పైప్‌లైన్ పనులను మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, వార్డు కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కారుపోతుల శిరీష, లెంకల సుజాత, మలిపెద్ది రజిత, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## కాకతీయుల నాటి కళావైభవం .ఆధరణ కోల్పోతున్న త్రిపుటేశ్వరాలయం

పెన్‌పహాడ్,7మార్చి,ప్రభాతవార్త:



మండలంలోని నాగుల పహాడ్ గ్రామంలో కాకతీయుల కాలం నాడు నిర్మించిన తిపుటేశ్వ రాలయం శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబయింది.ఆనాటి ఈ కళావైభవానికి పురావస్తు శాఖ ఆధరణ కరువైయింది.సూర్యాపేట జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న ఈ దేవాలయం మహిమాన్విత దేవాలయం.త్రిపుటేశ్వరాలయంతోపాటు వీరభద్రస్వామి ఆలయం కూడా ఇక్కడ కొలువై ఉండటం విశేషం.కాకతీయుల కాలం 1147లో ఈ దేవాలయం నిర్మాణం జరిగింది.దేవాలయంలో ఉన్న పురావస్తుశాఖ ఆధారాల ప్రకారం మహాభారతం,రామాయణంకు సంబంధించిన ఆనాటి లిఖిత పూర్వకాలు భక్తులను ఆకట్టుకుంటాయి.ఈ దేవాలయంలో నామేశ్వ, ఐతేశ్వర,కాటేశ్వర శివలింగాలు ఆకట్టుకుంటాయి.భక్తులు కోరిన కోరికలను తీర్చే కొండు బంగారాలుగా వెలశాయి.దేవాలయం జాతర ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభమైనట్లు ఆలయ కమిటీ చైర్మన్ సంకరమద్ది సుధీర్‌రెడ్డి తెలిపారు.ఈ ఉత్సవాలలో భాగంగా రాష్ట్రాల స్థాయి మహిళా కోలాటాలు, కబడ్డి,అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు.జాతర ఉత్సవాలకు విచ్చేయనున్న భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 7 ప్రభాతవార్త
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో



శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీన ర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కొండమల్లేపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చింతకుంట్ల అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం అంతర్జాతీయంగా మహిళా దినోత్సవం ఘనంగా జరిగిందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధా అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ తనకు తాను గౌరవించుకోవాలని స్త్రీలు, పురుషులతో సమానం అని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. లింగవివక్షత ఎట్టి పరిస్థితుల్లో చూపించకూడదని ఆడపిల్లలు భారమని ఏ తల్లి అనుకోకూడదని స్త్రీలకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక దృఢత్వం అవసరమన్నారు. స్త్రీలకు ధైర్యం, చైతన్యం మాతృత్వం, భక్తి , సహజ లక్షణాలను కోల్పోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రామలింగయ్య, వెంకటయ్య, లక్ష్మణ్, శ్రీరాములు, సునీత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ, ప్రిస్కిల్లా వరలక్ష్మి, లక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్స్ బుచ్చమ్మ, భారతమ్మ, హెల్పర్స్, లాలమ్మ, ప్రమీల తల్లులు, గర్భిణీలు, కిషోర పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సోమప్ప ఆలయంలో మహా శివరాత్రి పూజలు

నేరేడుచర్లటౌన్ మార్చి 7 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలంలోని సోమవరం గ్రామపంచాయితీ పరిధిలోని చారిత్రాత్మక సోమప్ప దేవాలయంలో శివరాత్రి సందర్భంగా గురువారం భక్తి శ్రద్ధలతో ఘనంగాపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, వేదపండితులు సాగి నర్సింహామూర్తి ఆధ్వర్యంలో మహన్యాసపూర్వక రు ద్రాభిషేకం, సహస్ర లింగార్చన, నవగ్రహ హోమం, రుద్రహోమ ం, మహానైవేద ్యం, నీరాజన మంత్రపుష్పములు నిర్వహించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ పర్యవేక్షించారు. ఈ పూజా కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

పెన్‌పహాడ్,7మార్చి,ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక సర్ప్ కార్యాలయంలో గురు వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో మ ండల సమాఖ్య ఆఫీస్ బేరర్‌ల కు,ఏపిఎంలకు ఏపిఎం అజయ్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపిడివో బాణాల శ్రీనివా స్,ఎంపివో నరేష్,ఏవో కృష్ణ సందీప్,సిసి చెన్నయ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు మంజుల,కార్యదర్శి నాగమణి,కోశాధికారి ఉపేంద్ర,స్వరూప, జయమ్మ ,ఆశ,మమ త,ప్రమీల,నిర్మ ల,ధనల క్ష్మి,పద్మ,సరి జ, వెంక టరవ ణతది తరులు పాల్గొన్నారు.

## గజ్జి నాగభూషణం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు, ప్రోత్సాహకం పంపిణీ

మాడ్గులపల్లి ప్రభాతవార్త:



మండలంలోని చిరుమర్తి గ్రామంలో యుపిఎస్ స్కూల్‌లో మెరిట్ విద్యార్థులకు గజ్జి నాగభూషణం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహకం అందజేశారు. పాఠశాలలో నాలుగు, ఐదు, ఆరు, ఏడు తరగతులకు చెందిన విద్యార్థులకు రూ.8,300 నగదు ప్రోత్సాహకాన్ని ఫౌండేషన్ అధ్యక్షురాలు గజ్జి అనసూయ పంపిణీ చేశారు. మొదటి విద్యార్థికి ప్రోత్సాహకం రూ.1300 రెండో విద్యార్థికి రూ.1100 అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాములమ్మ, ఉపాధ్యాయులు సత్తయ్య, విజయలక్ష్మి, ప్రభాకర్, విద్యాసాగర్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు గజ్జి మోహన్, కామిశెట్టి సరళ, సన్నిధి ప్రభావతి, కూరెళ్ళ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం

వేములపల్లి ప్రభాతవార్త:
సృష్టికి మూలం, సమాజంలో సగభాగం అయిన మహిళలు తమకు దక్కిన అవకాశాలను అందిపుచ్చుకొని అభివృద్ధిలో ముందడుగు వేయాలని వేములపల్లి ఎంపీపీ పుట్టల సునీత, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధనీలు అన్నారు. ఈ నెల 8వ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సహచర ఎంపీటీసీ కార్యాలయ మహిళా సిబ్బంది, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బందిని శాలువా కప్పి సన్మానించి పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శారద, ఎంపీఓ లలిత, టైపిస్టు సుజాత, సిబ్బంది అరుణ, సుష్మ, అనిత, తులసి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

